THE ANDHRA PATRIKA - MADRAS

6 పేజీలు వెల 1 అణా.

ఆంధ్ర అసెంబ్లీలో ప్రతిపక్షంగా ఉండేందుకు కృషిక్ పార్టీ నిర్ణయం
—3 వ పేజీ

ఆంధ్రపత్రిక

అయిదేండ్ల తర్వాత హిందీ ప్రచారాభివృద్ధి పరిశీలనకు కమిషన్: గవర్నర్ సూచన
—2 వ పేజీ

Regd No. M. 1118 సంపుటం 40. సంచిక 287 FOUNDER : DESODHARAKA K. NAGESWARA RAO కిరణ్మయి మంగళవారము 19-1-1954

హైదరాబాద్ కాంగ్రెస్ అధ్యక్షుడుగా శ్రీ కొండా రంగారెడ్డి ఎన్నిక

క్షుప్రాంతాల అభివృద్ధికి అదనపు ప్రాజెక్టులు

వచ్చే రెండేండ్లలో రు. 175 కోట్ల ఖర్చుకు జాతీయాభివృద్ధి సంఘ నిర్ణయం

న్యూఢిల్లీ, జనవరి 17: దేశంలో వెనకబడివున్నట్టివీ, క్షామబాధకు గురియై వుంటున్నట్టివీ ప్రాంతాలలో నిరుద్యోగ తీవ్రతను తగ్గించడానికి, జనంయొక్క కొనుగోలుశక్తిని ఇనుమడింపజేయడానికి పంచవర్ష ప్రణాళికలో మరికొన్ని కొత్తప్రాజెక్టులను చేర్చడానికి, వాటినిర్వహణం నిమిత్తం 150 మొదలు 175 కోట్లదాకా కేటాయించటానికి ప్లానింగు కమిషన్ వారు నిశ్చయించేశారు

ఇందులో 70 కోట్ల రూపాయలు కేంద్రప్రభుత్వం నిర్వహించే పనుల మొత్తాలకు అదనంగా చేరుతాయి. క్షామప్రాంతాలలో పనులకు, రాష్ట్రప్రభుత్వాలచేత అదనపు స్కీములను నడిపించడానికి 55 కోట్ల రూపాయలు పెట్టు తున్నారు. ఇక మిగిలిన 15 మొదలు 40 కోట్లదాకా తీసిన భాగాన్ని పట్టణాలలో నిరుద్యోగసమస్య యొక్క తీవ్రతను తగ్గించడానికిఅయి జనసమూహ నిమిత్తం వ్యయపెడతారు.

క్షామ ప్రాంతాలలో పనులు చేయించడం అన్నదిరాష్ట్రాలభాధ్యతలోనిదనే పలనిసిద్ధవ్యవహారం. ఇట్టివి దేశంలో 12 దాకావున్నట్లు కమిషన్ వారు లెక్కవేశారు. అస్సాం, బీహార్, బొంబాయి ఉత్తరప్రదేశ్, పశ్చిమ బెంగాలు, ఆంధ్రమద్రాసు, హైదరాబాదు, మైసూరు, పెప్సూ రాష్ట్రాలు జమ్మూ, అజ్మీర్ లలో అప్పటికప్పటికి, ఈ క్షామ ప్రాంతాలు వున్నాయి ఈప్రాంతాలలో పనులకు 40 కోట్ల రూపాయలకు పైగా కమిషన్ వారు కేటాయించి ఈ మొత్తాన్ని అప్పులుగా ఈ రాష్ట్రాలకు ఇవ్వడానికి నిశ్చయించేశారు. ఈరాష్ట్రాలు ఈ ఇచ్చిన అప్పులను 80 సంవత్సరాలలోనిదీ తీర్చుకుంటాయి. మొదటిరెండు సంవత్సరాలు వడ్డీ వుండదు.

పాత రాష్ట్రాల ప్రాజెక్టుల పథకాలను అలపరచడానికి ఒక 25 కోట్ల రూపాయలు కేటాయించబడుతున్నాయి. ఈ డబ్బులో 9 కోట్ల 10 లక్షల రూపాయలు విద్యుదుత్పత్తి పథకాలకు, రోడ్లురోడ్డు రవాణా అభివృద్ధి పథకాలకు, 8కోట్ల 10 లక్షల రూపాయలు, 8కోట్ల 50 లక్షల రూపాయలు నీటి పారుదల సౌకర్యాలకు, గృహ నిర్మాణ కార్యకలాపాలకు 1కోటి 50 లక్షల రూపాయలు, పరిశ్రమలు, పారిశ్రామికవేత్తలకు 1 కోటి 10 లక్షల రూపాయలు వ్యయపెడుతారు.

పట్టణాలలో నిరుద్యోగబాధ తగ్గించడానికని కేటాయించి 15 మొదలు 70 కోట్లదాకావున్న డబ్బును, (1) రాష్ట్రరాజధాని కార్పొరేషన్లను ఏర్పాటుచేసి చిన్న పరిశ్రమలను, కుటీరపరిశ్రమలను పెంపొందించడానికి, (2) ఇతరమైన కర్మాగారాలను నెలకొల్పడానికి, (3) ప్రభుత్వంవారి చేతనేమి, మునిసిపాలిటీల చేతనేమి, కో ఆపరేటివ్ సంస్థల చేతనేమి నడిపించబడే గృహ నిర్మాణ కార్యకలాపాలకు అప్పులుఇచ్చి తోడుపడడానికి, (4) రోడ్డు రవాణా సౌకర్యాలను పెంపొందించడానికి, (5) కార్మికశిక్షణ కేంద్రాలు, పని కేంద్రాలు, శిక్షణ తరగతులు, నడిపించడానికి, (6) స్టూడెంటు నిర్వాకమిషన్ వారి పథకాలు అమలు పరచడానికి వినియోగిస్తారు. వీటి అన్నింటివల్ల కొంతగా నిరుద్యోగ సమస్య యొక్క తీవ్రతను తగ్గించే సాధనాలు ఏర్పడుతుంది పారిశ్రామిక అభివృద్ధి కార్పొరేషన్ పాపనవల్ల తక్షణ కొంత కానుపడుతుందని అనుకుంటున్నారు

ఎఱ్ఱచొక్కాల సంస్థ రాజకీయాల్లో పాల్గొనదు

గఫూర్ ఖాన్ ముఖ్య అనుచరుని ప్రకటన

కరాచీ, జనవరి 17: తమ నాయకుడు ఖాన్ అబ్దుల్ గఫూర్ ఖాను ఆదేశించేవరకూ ఎఱ్ఱచొక్కాలవారి సంస్థ రాజకీయాలలో పాల్గొనదని గఫూర్ ఖాను తుదిభుజంగా వున్న అమీర్ మహమ్మద్ ఖాను ఈ వేళ పెషావర్ లో ప్రకటించారు. అమీరు మహమ్మద్ యిదివరలో పశ్చిమాన్ రాష్ట్ర కాంగ్రెసు కమిటీ అధ్యక్షుడుగా వుండెను ఇతర ఎఱ్ఱచొక్కాల వారితో బాటు ఈయనను జనవరి 6న విడుదలచేశారు

మా సంస్థను నిరంతరంగా నిషేధించటం వల్లను, గఫూరు ఖాన్ను నిర్బంధించడంవల్లను మా భవిష్యత్ రాజకీయ కార్యక్రమమును మేము నిర్ణయించుకొన జాలకున్నాము అని ఆయన ప్రకటించారు.

ఆరేళ్లు నిర్బంధంలో వుండడంవల్ల జాతీయ రాజకీయాలతోను, ప్రపంచ పరిస్థితులతో మా తమకు సంబంధం లేకుండాపోయిందనీ, స్వేచ్ఛగా పని చేయనిస్తే ఖాన్ అబ్దుల్ గఫూర్ ఖాను నాయకత్వమున తాను పనిచేస్తానని పాలార్ అమీన్ ఖాన్ అన్నారు.

దేవస్థాన బోర్డు సమావేశాలు

కర్నూలు, జనవరి 18: తిరుపతి దేవస్థానం బోర్డువారి సమావేశాలకు ప్రతిక్షేత్రప్రతినిధులను పోజరు కానిచ్చుటకు అంగీకరించబడిట్లు తెలుస్తున్నది. దీనికి సంబంధించిన పుత్రత్వులు యివ్వబడుచున్నవి ఇదివరలో యిలా అనుమతించడం జరగలేదు

రామకృష్ణరావుగారి మంత్రివర్గంలో రెవెన్యూ మంత్రి

కాంగ్రెస్ సంఘ వివిధశాఖల మధ్య సామరస్యం కల్గించడానికి వీలుగా స్వామిజీ రాజీనామా

హైదరాబాద్, జనవరి 17: సంస్థాన రెవెన్యూమంత్రి కొండా వెంకటరంగారెడ్డిగారు ఇవాళ హైదరాబాద్ ప్రదేశ కాంగ్రెసు సంఘ అధ్యక్షులుగా ఎన్నుకోబడినారు. స్వామి రామానంద తీర్థగారు రాజినామాను ఇవ్వటంచే ఈ ఖాళీ ఏర్పడింది.

రంగారెడ్డిగారికి, పోలైన 155 ఓట్లలో, 102 ఓట్లు వచ్చాయి బొమ్మకంటి నర్సింగరావు రావుగారికి 47 ఓట్లు, గోపాలరావు ఎక్బోటేగారికి 2 ఓట్లు, ముఖ్యమంత్రి వి రామకృష్ణరావుగారికి ఒకఓటు, జనార్దనరావు దేశాయ్‌కి ఒకఓటు వచ్చాయి రెండుఓట్లు మురిగిపోయాయి

ఎన్నికలు జరపటంలో మామూలుగా జూమి నేమను పత్రాలు స్వీకరణ, పరిపంపారణ విధానాలు అనుసరించటం జరుగలేదు. గడచిన జనవరి 8 తేదీన కాంగ్రెసు అధ్యక్షులు పండితి నెహ్రూ పనుకొన జరిగిన కాంగ్రెస్ కార్యనిర్వాహక సభా పతి బాయకుని ఎన్నిక పద్ధతిని ఇవాళ అనుసరించటం జరిగింది ఈపద్ధతి ప్రకారం ప్రతిపక్షం అధ్యక్షులవిగా ఎవరిని ఎన్నుకోదలచిందీ బాలట్ మీద పేర్కొనటం జరిగింది. పండితి నెహ్రూ సూచించిన ఈవిధానాన్ని అనుసరించటానికి ప్రదేశ కాంగ్రెసు పక్షులు ఎన్నికను పూర్వమే అమోదించారు.



శ్రీ కె వి రంగారెడ్డి

శ్రీ రామానంద తీర్థ

అధ్యక్షపదవికితోలి ఆంధ్రుడు

హైదరాబాదు కాంగ్రెసుకు తొలి హరిగా ఎన్నికైన ఆంధ్రులు రంగారెడ్డిగారు. వీరికి 68 ఏళ్ళువున్నాయి వీరికి పూర్వం గోవిందరావ్ జాజాల్, హిందూ, స్వామి రామానంద్ తీర్థగార్లు అధ్యక్షులుగా ఎన్నికైనారు. వీరు ముగ్గురూ మహారాష్ట్రులే తెలంగాణా, మహారాష్ట్ర, కర్ణాటక ప్రదేశకాంగ్రెసు సంఘాలు పంజాబులో పనిచేసేటంతవరకూ, తెలంగాణ కాంగ్రెసు సంఘానికి రెడ్డిగారు అధ్యక్షులుగా పనిచేశారు. 1928 లో ఆంధ్రమహాసభ వ్యవస్థాపకులలో ఒకరు. గ్రంథాలయ, ప్రజాపంథాల ఉద్యమాలతో సన్నిహిత సంబంధం కలిగిఉన్నారు. 1987 నుంచి 89 వరకూ లెజిస్లేటివ్ కౌన్సిల్ సభ్యులుగా ఉండి, జాగీరు రద్దుకూ, అంతిర్వర్ణ వివాహాల శాసనానికీ, అంటరాని తనం నిర్మూలనకూ కృషి చేశారు. 1946 లో స్వాతంత్ర్య సమరంలో పాల్గొన్నారు. 1948 లో డిటెన్యూగా తీసుకువెళ్లబడ్డారు. గత పార్లమెంటులో సభ్యులుగా ఉన్నారు. ప్రజారంగంలో చాదాపు నుంచీ పనిచేస్తున్న అనుభవాన్ని రెడ్డిగారు కడించారు.

ఎన్నిక

అఖిలభారత కాంగ్రెసు కార్యదర్శి శ్రీనివాస మలయ్యగారు ఎన్నికకు రిటర్నింగు అఫీసరుగా వ్యవహరించారు. ప్రదేశ కాంగ్రెసు పంథపక్షులు 198 మందిలో 155 మంది ఎన్నికలో పాల్గొన్నారు. అందులో రెండు వోట్లు మురిగిపోయాయి.

శ్రీనివాస మల్లయ్యగారు పోలు పూర్తికాగానే రెడ్డిగారికి వచ్చిన వోట్లు మాత్రమే ప్రకటించారు. కాంగ్రెసు కార్యనిర్వాహక సభా పతి బాయకుని ఎన్నిక ఫలితాల ప్రకటనలాగానే మిగిలిన వారి వోట్లనుకూడా ప్రకటించాలని శ్రీ కొండా లక్ష్మణ్ బాపూజీ కోందరు పట్టుబడారు. నామినేషన్ పత్రాలు బాకులుచేయటను నేది లేనందున, ఫలితాలు ప్రకటించటంభావ్యం గావుండదని ముఖ్యమంత్రి, శ్రీనివాస మలయ్యగారు చెప్పారు. కొంతిచర్చ జరిగిన తర్వాత, చిట్టచివరకు శ్రీనివాసమల్లయ్యగారు ఎన్నికల ఫలితాలు పూర్తిగా

(2 వ పేజీ చూడండి)

రాష్ట్రాలపునర్నిర్మాణాందోళనలో కాంగ్రెస్‌వారు పాల్గొనరాదు

కల్యాణీ కాంగ్రెస్ విస్పష్ట తీర్మానం చేయగలదని ఆచార్య అగర్వాల్ ప్రకటన

పాట్నా, జనవరి 17: రాష్ట్రాలను పునర్నిర్మాణంకోసం కాంగ్రెసు వాదులు బహిరంగంగా ఆందోళన చేయరాదని కాంగ్రెస్ అధిష్ఠాన వర్గంవారు యిచ్చిన ఆదేశ ముమీద కల్యాణీకాంగ్రెసు మహాసభ పునర్ద్వాటింపబడ్డ వని అ భా కాంగ్రెసు కమిటీ కార్యదర్శి శ్రీ ఎస్. ఎన్. అగర్వాల్ ఈ వేళ ఇక్కడ సూచించారు.

రాష్ట్రాల పునర్నిర్మాణ విషయమున్న యోర్పరచి వుండడం వల్ల రాష్ట్రాల పునర్నిర్మాణం విషయమై బహిరంగంగా వివాదాలు పొగిందకూడదనీ, తమ అభిప్రాయములను ప్రజలకు కమిషనుకు వివేదించాలనీ ఆచార్య వినోబాభావే అభిప్రాయపడుతున్నట్లు కూడా శ్రీ అగర్వాల్ పత్రికా ప్రతినిధులకు తెలిపారు

పిల్లికేలా, భారతవాసను ఒరిస్సాలో చేర్చాలని హరికృష్ణ మెహతాలో చేస్తున్న ఆందోళన విషయమై మీ అభిప్రాయమేమి? అని అడగ్గా ఈవిషయమై మెహతాతో బహిరంగంగాచేసిన ప్రకటనను తాను చూడలేదనీ, ఒకవేళ ఆయన అట్టిఆందోళన చేసున్నట్లయితే అది తప్పేనని, ఇట్టి ఆందోళన చేయరాదని కాంగ్రెసు వర్కింగ్ కమిటీ స్పష్టంగా నిర్దేశించిందని శ్రీ అగర్వాల్ సమాధానం చెప్పారు.

మూడోదిశలో జరుగుతున్న ఆందోళనవిషయమై ప్రశ్నించగా ఎవ్వరైనా చట్టములను ఉల్లంఘించి చేటటయితే వ్యాయశాస్త్రమునుసరించి వారికి శిక్షలు పడితివని అగర్వాల్ అన్నారు.

వచ్చే పర్యాదిగ పమ్మేళనలో పునరాలోచనగా ఏప్రిల్ 18 లోపుగా గయా జిల్లాలో 8 లక్షల యెకరాల కోటాను సేకరించ వీలవుతుందని ఆచార్య భావే ఆశిస్తున్నట్టున్నా, బీహారులో 32 లక్షల యెకరాలకోటా లభించేటంతవరకు బీహారులో పేదిక్షేత్రపయ ఆచార్య భావే నిశ్చయించినట్టున్నా శ్రీ అగర్వాల్ తెలిపారు.

అగ్రరాజ్యాల విదేశాంగమంత్రుల సభాస్థలిపై అంగీకారం

బెర్లిన్, జనవరి 17 వచ్చేవారంలో సమావేశం కాబోతున్న నాలుగు అగ్రరాజ్యాల విదేశాంగమంత్రులసమావేశం ఒకవారం పశ్చిమబెర్లిన్‌లోనూ, ఒకవారం తూర్పుబెర్లిన్‌లోనూ ఉమ్మడిగా పరపగా జరుగుతుందని నాలుగురాజ్యాలు ఒకటయిన కిలిదికారి ప్రకటనలో నేడు వెల్లడించినవి మొదటివారం పశ్చిమబెర్లిన్‌లో విన్నర్మనీ ఆక్రమణసంఘ కార్యాలయంలోనూ, రెండవవారం తూర్పుబెర్లిన్‌లో విసోవియట్ రాయబారి కార్యాలయంలోనూ, మూడవవారం ఆక్రమణసంఘ కార్యాలయంలోనూ, ఈవిధంగా సమావేశమవుతుంది.

సదీలోయ ప్రాజెక్టుల నిర్వహణకు ప్రత్యేక సంస్థ

అన్ని స్థాయిలలో కార్యక్రమాల సమన్వయానికి చర్యలు

న్యూఢిల్లీ, జనవరి 17: దేశంలో సదీలోయ ప్రాజెక్టుల నిర్వహణాన్నంతా సమాహారపరచి, సరిగ్గా వ్యవస్థీకరించి పని జరిగేట్లు చూడ్డానికి ఇంజనీర్లతో ఒక బోర్డును మంత్రులతో ఒక బోర్డును ఏర్పాటు చేయడానికి కేంద్రం పూనుకుంటున్నట్లు ప్లానింగు మంత్రి శ్రీ గుల్జారీలాల్‌నందా నేడు వెల్లడిచేశారు.

ఇంజనీర్ల బోర్డులో ఈ సదీలోయ ప్రాజెక్టులను నిర్వహిస్తున్న ఇంజనీర్లు, ప్రతిరాష్ట్రంనుంచి ఒకొక్క ప్రతినిధి వుంటారు. దీనికి అధ్యక్షుడుగా శ్రీ కన్‌వార్ జైన్ పనిచేస్తారు. మంత్రుల బోర్డువారు ఈ ప్రాజెక్టు విధానాలను, వాటిని అమలు జరపడానికి తీసుకోవలసిన చర్యలను నిర్ణయిస్తారు.

ఈ రెండు బోర్డుల నియామకాన్ని గురించి తాను ప్రధాన మంత్రికి వ్రాసివున్నానని, ఇవి పూరిశీ బోర్డులుగాక, దైనందిన కార్యక్రమాల్లో పని జరిగేటు చూచి, ఫలితాలు చూపించడానికి ఏర్పాటు చేయబడుతున్నాయని శ్రీ నందా పత్రికా విలేఖరులతో ఈ విషయాన్ని గూర్చి ప్రస్తావిస్తూ అన్నారు.

పంచవర్ష ప్రణాళిక

ఆచార్య భావే విమర్శ

భిక్షియార్ పూరు, జనవరి 17: "జనాభా హెచ్చుటవల్ల నిరుద్యోగం హెచ్చుతున్నదనే విషయాన్ని జాతీయాభివృద్ధి ప్రణాళిక నిర్మాతలు ఆలస్యంగా గ్రహించారు భూకంపం వస్తుందని మనము ఊహించజాలక పోవచ్చు. జనాభా పెరుగుదల యిటు వంటిదికాదు" అని ఆచార్య వినోబాభావే ఈ వేళ యిక్కడ అన్నారు

నేటి పాయంకాలం ప్రార్థన సభలో ఉపన్యసిస్తూ ఇలా అన్నారు: నిరుద్యోగసమస్య పథకనిర్మాతలకు తెలవేపనకాయగా వున్నమాట నిజమే. కాని అవినీతికరమైన బాహ్యాయ ప్రచారమును, సినీమాలలో అసహ్యకరమైన ఫిల్ముల ప్రదర్శనను ఆపాలని వారికి తట్టలేదు యువకులను బలహీన్య సంపన్నులనుగా చేసే విద్యనేర్పాలి.

పట్టణాల్లో వ్యవసాయ కళాశాలను స్థాపించడమెందుకో వారు బోధపడడంలేదు. కళాశాలలలో ప్రవేశించే వారు శీతాతపాలను సహించలేరు. ఫలితం పట్టభద్రులైన తరువాత తమపొలాలకు వెళ్లరు. ఉద్యోగాలకోసం ఎగబడుతున్నారు. జీవితానికి అక్కరరాని విద్యావిధానంలో మరొకలాగు ఎలా జరుగుతుంది."

పాన్ ముంజాన్ సంప్రదింపులు

పాన్ ముంజాన్, జనవరి 18: కొరియా శాంతి సమావేశం ఏర్పాటుకు సంప్రదింపులను తిరిగి ప్రారంభించవలసిందని మిత్రరాజ్యాల సంధానోద్యోగి ఎడ్విన్ మార్టిన్ కొడిక్కడ కమ్యూనిస్టు సంధానోద్యోగులను హెచ్చరించారు. కమ్యూనిస్టులు మిత్రపక్షాన్ని అవమానించే పదాలను సమావేశపు రికార్డులు నుంచి తొలగించాలని మార్టిన్ కోరారు.

కామన్‌వెల్తు అభివృద్ధికి బ్రిటన్ సహాయం

ఖజానా మంత్రి బట్లర్ వివరణ

సిడ్నీ, జనవరి 17: కామన్‌వెల్తు రాజ్యాల అభివృద్ధికిగాను తాను చేయగల్గిన సహాయాన్నంతా బ్రిటన్ చేస్తుంది అని బ్రిటిషు ఖజానామంత్రి ఆర్ ఏ బట్లర్ నేడు ఇవ్వటి రేడియోలో మాట్లాడుతూ ఉద్ఘాటించారు.

అయితే ఈ సహాయంచేయడానికి ముందు బ్రిటన్ ఇప్పటికన్నా ఎక్కువ బలపడాలని, ముఖ్యంగా రక్షణ వ్యవహారాలలో ఇప్పటికన్నా ఎక్కువ బలాన్ని సంపాయించాలని, అప్పుడు కామన్‌వెల్తు అభివృద్ధికి ప్రభుత్వాయీ, వైవేటు వ్యక్తులు గూడా బాగా సహాయపడగలరని బట్లర్ వివరించేశారు. బ్రిటన్ కామన్‌వెల్తు దేశాలకు చేయగల సహాయానికి ప్రస్తుతం మూడు బడ్జెటులు వున్నాయి. అవి (1) మనుష్యులు, (2) డబ్బు, (3) సామాగ్రి అన్నారు.

కామన్‌వెల్తు మంత్రుల సభను గురించి, వైర్లెసు ప్రాంతాన్ని గురించి మాట్లాడుతూ, ఇందులో ఏ ఒక్కరికీ దెబ్బతగిలినా, తక్కిన అందరికీగూడా తీసలుతుందని, అందువల్ల అంతా కలిసికట్టుగా జాగ్రత్తగా పనిచేయాలని, విడిపోవాలనుకుంటూ, వ్యాపారాన్ని అభివృద్ధి పరచుకోవాలని అన్నారు. మనం అంతా బలాన్ని సంపాయించుకోవాలి మన కాళ్లమీద మనం నిలబడటానికి ప్రయత్నించాలి. అప్పుడు మనం స్వతంత్రులం అవుతాం అన్నారు.

గుంతకల్లు సమీపంలో గూడ్సుబండికి ప్రమాదం

పట్టాలు తప్పి యేటిలో పడినందున నలుగురి మరణం

మద్రాసు, జనవరి 18: గుంతకల్ హుబ్లీ రైలుమార్గంలో గుంతకల్లు స్టేషనుకు 7 మైళ్ళ దూరంలోవున్న బంతేన హాల్టింగ్ వద్ద రాత్రి 1-30 గంటలకు ఒక గూడ్సుబండికి ఘోరమైన ప్రమాదం సంభవించింది ఫలితంగా 4 గురు మరణించారు. మరికొందరికి గాయాలు తగిలాయి.

మామూలుగా గుంతకల్లు నుంచి సుమారు 15 బోగన్‌లతో ఈ గూడ్సు బండి బయలుదేరింది. బంతేనహాల్టింగ్ వద్ద ఒక యేటిపైనున్న బంతేనవద్దకు చేరుతో గానే చివరవున్న 6 పెట్టెలు విడిపోయాయి. అందులో 8 పెట్టెలు ఎగిరి 25 అడుగుల ఎత్తునుంచి యేటిలోకి పడిపోయాయి. గార్డు పెట్టె, మరో రెండుపెట్టెలు పడిపోయాయి విడిపోయిన పెట్టెలు తిరిగి వచ్చి గుడ్సు కొనడంతో ఈ మూడు పెట్టెలు ఎగిరి యేటిలో పడినవి. చనిపోయినవారిలో ఇరువురు శ్రీ డి. సుబ్బరాయుడు (పెట్రోల్ కంట్రోలరు, గుంతకల్లు), స్టోర్ ఇంజన్ డ్రైవర్ యస్. మహమ్మద్దు గార్లు. ఫైర్ మన్, పాయింట్స్ మన్‌లకు గాయాలు తగిలాయి. వారిలను గుంతకల్లు ఆస్పత్రికి చికిత్సకై చేర్చారు.

ప్రమాదం జరిగినట్లు వార్త అందగానే జిల్లా మెడికల్ ఆఫీసరు 8 గం. లకు వచ్చి గాయపడ్డవారిని ఆస్పత్రికి చేర్పించారు. బంతేనలో 900 అడుగుల లైను దెబ్బతిన్నది. పట్టాలు అడుగున వున్న బద్దీలు పూర్తిగా విరిగిపోయాయి.

86 గంటల అవంతరం లైనుపై రాకపోకలు ప్రారంభం కాగలవని తెలుస్తున్నది.

విజయవాడనుంచి చేరవలసిన కర్నూలు బట్టి 3 గురు చనిపోయారు. వీరు డ్రైవరు, స్పెసలు డ్యూటీలో వున్న ఒక కంట్రోలరు, ఒక అండరుగార్డు. వీరంతా రెస్ట్‌వాన్‌లో ప్రయాణం చేస్తున్నారు, మరొకగార్డు. స్టోర్ ఫైర్ మన్‌లకు గాయాలు తగిలి ఆస్పత్రిలో చేర్పబడినారు. ఆస్పత్రిలో యీ వుదయం మరొకరు మరణించారు.

మా బళ్లారి విలేఖరి యిలా తెలియజేస్తున్నాడు. గాయపడిన వారి పేర్లు: అండర్ గార్డు సుబా, ఫస్టు ఫైర్ మన్ కె మహమ్మదు హుస్సేన్, గార్డు మహబూబ్, రెండవ ఫైర్ మన్ ఖాదర్ ప్రమాదం బంతేనహాళ్ కైవనహాళ్ స్టేషన్ల మధ్య జరిగింది.

హుబ్లీనుంచి వచ్చేబండి బళ్ళారినుంచి 8 గంటలు ఆలస్యంగా బయలుదేరింది.

సింహళ-భారతీయ సమస్యపై సంప్రతింపులు

అక్రమవలసను అరికట్టటంపై సమాధానం

న్యూఢిల్లీ, జనవరి 17: భారత సింహళ ప్రధానులు ఉభయదేశాలకు సంబంధించిన సమస్యపై జరుపుతున్న సంప్రతింపులు ఇవ్వాళకూడా జరిగాయి. నేటిసమావేశంలో వీరి సలహాదారులుకూడా పాల్గొన్నారు. రెండు ప్రతినిధివర్గాలు తమతమ వాదాలను వివరించాక, పూర్వవ్యవస్థ జరిగింది. అనంతరం రెండుదేశాల తీరపు జాతి రెండు అధికారసంఘాలను ఏర్పాటు చేశారు ఈసంఘాలు నేటికి సమావేశంలో చర్చకు తగిన సూత్రాన్ని తయారుచేస్తాయి.

నేటి సమావేశంలో అక్రమ వలస విషయంలో ఏ కీలకాంశం చర్చకు వచ్చినట్లు తెలిసింది. దీనిని నివారించటానికి భారతీయప్రభుత్వం కొన్ని ముఖ్యమైన అన్ని చర్యలూ తీసుకొంటున్నదని సింహళప్రతినిధులు తృప్తిచెందారట. ఇకమీదట దీనిని గట్టిగా అరికట్టేందుకుగాను సింహళంలో గల భారతీయసంతతి వారి సందర్భనీ రిజిస్టరు చేయాలని ఉభయపక్షాలూ ఒప్పుకొన్నాయట. అంటే కొంతకాలమయినా రిజిస్టరు కాని వారందరినీ అక్రమంగావలసినవచ్చి వచ్చినవారుగా ఎంచుతారు. అట్లా కాదని ఋజువు చేసే బాధ్యత వారిపైనే వుంటుంది.

భారతీయ, పాకిస్తానీ పౌరసత్వ చట్టాన్ని న్యాయంగా అమలు జరపటానికీ, పౌరసత్వ దరఖాస్తులపై 1955 డిసెంబరు 31 లోగా చర్యలు పూర్తిచేయటానికీ కూడా సింహళ ప్రతినిధులు ఒప్పుకొన్నారట. పౌరులుగా రిజిస్టరు చేయబడినవారినీ, భారతీయ పౌరులుకూడా కానివారినీ వేరే పిటర్ల జాబితాలో చేర్చి, సింహళ పార్లమెంటులో వారికి వేరే ప్రాతినిధ్యం ఇస్తారు.

ఆంధ్ర మంత్రివర్గ విస్తరణ

బాధ్యత పూర్తిగా ప్రకాశంగారిదేనని సంజీవరెడ్డిగారి ప్రకటన

నిడదవోలు, జనవరి 17: మంత్రివర్గ విస్తరణ గురించి తమకేమీ తెలియదనీ, ఆపని ప్రకాశంగారిదనీ, ఆవసరమని వారు భావిస్తే యితర మంత్రులతో కూడ ఆలోచించ కక్కర్లేకుండ వారికి ఎవరి మీద నమ్మకముంటే వారిని తీసుకోవచ్చనీ, ఉపముఖ్యమంత్రి శ్రీ నీలం సంజీవరెడ్డిగారు నేడు సభలో పురప్రముఖులడిగిన ప్రశ్నలకు సమాధానంగా చెప్పారు.

శ్రీ సంజీవరెడ్డిగారు కలకత్తామెయిలులో వెడుతుండగా తూర్పుమధ్యంలో యిచట నేడు సభలో పురజనులు ఘన స్వాగతమిచ్చారు. పంచాయతీ అధ్యక్షులు చామర్తి పర్యవాదాయణ, జిల్లా కాంగ్రెసు అధ్యక్షులు అల్లూరి బాపినీడు, కాపనపక్షులు చిట్టూరి ఇంద్రయ్యగారు మంత్రిగారిని పుష్పమాలాంకృతులు గావించారు.

విశాఖపట్నంలో పౌరులు ప్రకాశం కాంగ్రెసుకూ అన్నప్రశ్నకు సమాధానమిస్తూ ప్రపంచమే కాంగ్రెసుకు మైనప్పుడు ప్రతిదీ కాంగ్రెసుకే, యేదీ కాదనీ జవాబిచ్చారు.

ఉత్పత్తి కొనుగోలుదార్లు సహకార సంఘాలకు భాధ్యతీకరణ అధికారమిచ్చే విషయమై ఆలోచించబడుతున్నదనీ ఏకైంట నియామకం ముల్కనూరు విషయాలను గురించి శ్రీ కోటిరెడ్డిగారు చెప్పాల్సివుంటుందనీ మరో ప్రశ్నకు సమాధానంగా అన్నారు.

తిరుగొచ్చి ఎన్నికల గురించిన ప్రశ్నకు జవాబిస్తూ తాము కల్యాణీ కాంగ్రెసు మహాసభ అనంతరం వేళ గలమనీ, ప్రజాస్వామ్యంలో పిపార్టీ అధికారంలోవున్నా ఒకటే గమ్యం ఒకపార్టీని ఎన్నుకోవడంలో పోటీల్లో తిమ తెలివితేటలు ప్రదర్శించగలరనీ అన్నారు. కాంగ్రెసుకు విజయం చేకూరగలదన్న ఆశాభావం వెలిబుచ్చారు. (స్వ. వి.)

నేడే చూడండి
సారథి చిత్రం...
అంతా యనివార్యమే!

గంటల పంచాంగం

శ్రీ విజయ సం॥ పుష్య శు॥ పూర్ణిమ 1954 సం॥ జనవరి 19 మంగళవారము సం॥ పూర్ణిమ వ 8-8 పుష్య తె 5-19 వర్జ్యం వ 12-48 ల 2-27 తు.

బు॥ ప్రథమ జనవరి 20 బుధవారం బు॥ ప్రథమ వ 8-26 ఆ॥ తె 6-36 వర్జ్యం సా 6-48 ల 8-30 తు

ఆంధ్రపత్రిక

ఒడుకలేయని యొకపరింపని పరమప్రయత్నమును తన మనంబున కగి ఆ కొడుకుల కవిపేయుటకి బిరాయలును పరమధర్మపథకమం కెంపన్-(మహాభారతము)

శ్రీ విజయ సం॥ పుష్య శు॥ పూర్ణిమ

మంగళవారం

హైదరాబాద్ కాంగ్రెస్ సంఘ అధ్యక్షుడు

హైదరాబాదు కాంగ్రెస్ సంఘ అధ్యక్ష పదవికి అత్యధిక సంఖ్యాకులచే ఎన్నుకోబడిన శ్రీ కొండా వెంకట రంగా రెడ్డిగార్ని, ఆ పదవికి రాజీనామా నిచ్చి హైదరాబాదు కాంగ్రెసులో ఐకమత్యాన్ని నెలకొల్పడానికి తోడ్పడిన స్వామి రామానంద తీర్థాగారిని హృదయపూర్వకంగా అభినందిస్తున్నాము. శ్రీ రంగారెడ్డిగారి ఎన్నికవల్ల రాష్ట్ర మంత్రివర్గంలో కాంగ్రెసువాదులందరికీ సంపూర్ణ విశ్వాసం వున్నదని మరొకసారి ఋజువైనది. ప్రదేశ కాంగ్రెసు సంఘమూ, రాష్ట్ర మంత్రివర్గము సన్నిహిత సంబంధములను ఏర్పరచుకొని, రాష్ట్ర క్షేమాన్ని, ప్రజల శ్రేయస్సును, వారి అభ్యుదయాన్ని మనస్సులో పెట్టుకొని ఏకవిధానాన్ని అనుసరించడం అవసరమని కాంగ్రెసువాదులు గుర్తించుట అత్యంత శుభసూచకము.

స్వామి రామానందతీర్థాగారు రాజీనామా ఇవ్వడం, హైదరాబాదు కాంగ్రెసుతగాదాల దృష్ట్యా తప్పనిసరి అయింది. సంస్థానంలో కాంగ్రెసు సంస్థను స్థాపించి బహుకాలం సంస్థానప్రజల స్వాతంత్ర్య పోరాటంలో ప్రముఖ పాత్రను నిర్వహించిన వీరు సంస్థాన కాంగ్రెసు వాదుల మధ్య ఐకమత్యాన్ని సాధింపలేకపోవడంవల్ల, అట్టి ఐకమత్య సాధనకు వారు మరొకరికి అవకాశం ఇవ్వక తప్పినదిగాదు. శ్రీ రామానంద తీర్థాగారు రాజీనామా ఇవ్వడం వల్ల ఏర్పడిన ఖాళీకి డాక్టర్ బిందూగారినిగాని, శ్రీ కొండా వెంకట రంగారెడ్డిగారినిగాని ఎన్నుకోవాలని ప్రదేశ కాంగ్రెసు ప్రముఖులు కొందరు సూచించారు ఈ ప్రతిపాదన వెల్లడి అయినప్పుడు ప్రస్తుత పరిస్థితులలో బిందూగారిని ప్రదేశ కాంగ్రెసు సంఘ అధ్యక్షులుగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నప్పటికీ కాంగ్రెసు వాదులలో ఏర్పడిన విభేదాలు తొలగవని, వెనుక రామానందతీర్థా రామకృష్ణ రావుగార్లమధ్య పోటీ ఏర్పడగా - వీర్ని రాజీగా, అందరూ అంగీకరించినా వీరు ఇరువర్గాలను ఏకపక్షంగా చేయలేకపోయారని, కనుక మరొకర్ని ఎన్నుకోవడం వాంఛనీయమని మేము సూచించియుంటిమి

హైదరాబాదు కాంగ్రెస్ సంఘ సభ్యులు పూర్వాపరాలన్నింటిని విచారించి, నేటి రాష్ట్రావసరాలను గుర్తించి ముఖ్యమంత్రికి విశ్వాసపాత్రుడైన శ్రీ రంగా రెడ్డిగార్ని ప్రదేశ కాంగ్రెస్ అధ్యక్షులుగా ఎన్నుకొని ఇతర రాష్ట్రాలకు మార్గదర్శకులైనారు. ఏ రాష్ట్రంలో కాంగ్రెస్ సంఘాలు, కాంగ్రెస్ మంత్రివర్గాలు ఎడముఖం, పెడముఖంగా వున్నవో ఆ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రతిష్ఠ పూర్తిగా దెబ్బతిన్నది. కాంగ్రెస్ వాదులు పూర్తిగా ప్రజల విశ్వాసాన్ని కోల్పోయినారు బీహారు కాంగ్రెసు వాదులు కూడా ఈ వాస్తవ విషయాన్ని గుర్తించి రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ శ్రీ కృష్ణసిన్హాను ప్రదేశ కాంగ్రెసు అధ్యక్షునిగ ఎన్నుకున్నారు అయితే ముఖ్యమంత్రే ప్రదేశ కాంగ్రెసు అధ్యక్షుడుగా కూడా వుండడం అంతి వాంఛనీయం గాదు

ఇప్పుడు శ్రీ కొండా వెంకట రంగా రెడ్డిగారు నిర్వహించవలసిన బాధ్యత అత్యంత గురుతరమైనది. తెలంగాణా జిల్లాలలో కాంగ్రెసు సంఘాలను పటిష్ఠం చేయాలి కాంగ్రెసు సేవకులను సంఘటిత పరచి వారికి ఆత్మవిశ్వాసాన్ని కల్గించి, వారు కార్యరంగంలోకి ప్రవేశించడానికి ఉత్సాహం కల్గించాలి హైద్రాబాద్ జిల్లాల కాంగ్రెసు సంఘాలను పునరుజ్జీవింపచేయడంతో బాటు కొన్ని ప్రాంతాల్లో పునర్వ్యవస్థీకరించడం కూడా అవసరం కావచ్చు.

కాంగ్రెస్‌వాదుల సంపూర్ణ విశ్వాసాన్ని చూరగొన్న ముఖ్యమంత్రి, ప్రదేశ కాంగ్రెసు అధ్యక్షుడు కలసి మెలసి పరస్పరం సహకరించుకుంటూ వ్యవహరిస్తే సంస్థానంలో కాంగ్రెసుకు తిరిగి పూర్వ ప్రతిష్ఠను సమకూర్చవచ్చును

మరొక విశ్వకళాపరిషత్తు

రాష్ట్రంలో మరొక విశ్వకళాపరిషత్తును స్థాపించడానికి మంత్రివర్గం తీర్మానించిందన్నప్పుడు ఆంధ్రులు ఎంతో ఆనందింపవలసియున్నది. ఉన్నత విద్యావిషయంలో మంత్రివర్గం ఇంత శ్రద్ధ వహిస్తున్నందుకు ఆంధ్రులందరూ మంత్రివర్గాన్ని మనస్ఫూర్తిగా అభినందింపవలసియున్నది తిరుపతిలో వెంటనే ఒక విశ్వకళా పరిషత్తును స్థాపించడం అవసరమని ఆరు సంవత్సరాలక్రితం అధికారులకు సూచించాం. అప్పట్లో ప్రకాశంగారి మంత్రివర్గం తిరుపతిలో విశ్వకళా పరిషత్తును స్థాపించడానికి నిర్ణయించగా, ఆ నిర్ణయాన్ని సమర్థించాము అట్టి విశ్వకళాపరిషత్తు స్థాపనకు వెంటనే అవసరమైన చర్యలు తీసుకోవాలని కోరినాము తిదాది ఎన్నో సందర్భాల్లో అధికారుల అశ్రద్ధను, ఆలస్యాన్ని నిశితంగా విమర్శించాం అమరావతి, నలందా, నాగార్జునకొండలవలె తిరుపతి అంతర్జాతీయ విజ్ఞాన కేంద్రంగా వర్ధిల్లాలని, శాంతినికేతనమువలె విశ్వవిఖ్యాతిగల సాంస్కృతిక కేంద్రంగా వర్ధిల్లాలని ఆ సందర్భాల్లో ఆశించితిమి

కాని, ఆంధ్ర మంత్రివర్గం తిరుపతి విశ్వకళాపరిషత్తును స్థాపించాలని క్రిందటి వారం చేసిన తీర్మానం చూస్తే ఆంధ్ర జాతివికాసాన్ని, ఆంధ్రరాష్ట్ర సర్వతోముఖాభివృద్ధిని ఆశాంక్షిస్తున్న వారందరికీ విపరీతమైన బాధ కల్గుతున్నది. మంత్రివర్గం విద్యావ్యాప్తిని సాధించడానికి గాక రాజకీయ ప్రయోజనాలనుసాధించడానికి ఈవిశ్వకళాపరిషత్తును స్థాపింపదలచినదని గ్రహించిన, రాష్ట్ర భవిష్యత్తును తలుచుకొని విచారపడక తప్పదు.

రాయలసీమ ఆంధ్రరాష్ట్ర అవతరిస్తాయనే వాదని వాదిస్తున్నవారు మంత్రివర్గం పై విశేషప్రాబల్యాన్ని కలిగి వున్నంతవరకు ఇట్టి విపత్తులు అనివార్యములు, రాయలసీమ కళాశాలలను ఆంధ్రవిశ్వకళాపరిషత్తునుండి వేరుచేసినవారు, ఆ కళాశాలలను తిరిగి ఆంధ్ర విశ్వకళాపరిషత్తుతో అనుబంధించడానికి ఎన్నటికీ సమ్మతించరు కనుకనే వారి ప్రయత్నం చిత్తూరు, కడప, కర్నూలు, అనంతపురం, నెల్లూరుజిల్లాలకు విడిగా విశ్వకళాపరిషత్తును ఏర్పాటుచేస్తున్నారు. ప్రస్తుతం మద్రాసు విశ్వకళాపరిషత్తులో చేరివున్న రాయలసీమ కళాశాలలను అదేప్రకారం ఎంతోకాలం వుండడానికి వీలులేదు పశ్చాత్తాపానంతరం అయినా ఈ కళాశాలలను ఆంధ్రవిశ్వకళాపరిషత్తు వశం చేయకతప్పదు ఈ "ప్రమాదాన్ని" నివారించడానికిఆంధ్ర మంత్రివర్గం తిరుపతి విశ్వకళాపరిషత్తును, జిల్లా నుంచే ఏర్పాటు చేయడానికి నిశ్చయించింది రాయలసీమ కళాశాలలు తిరిగి ఆంధ్ర విశ్వకళా పరిషత్తులో రాయలసీమ-కొస్తా జిల్లాలనే విభాగంలోయి ఈ రెండు ప్రాంతాలూ రాజకీయంగా గాకపోయినా సాంస్కృతికంగా, వైజ్ఞానికంగా ఏకం కాగలవు అట్టి పరిణామాన్ని నివారించడమే ఆంధ్ర మంత్రివర్గ 'లక్ష్యం'. సాంస్కృతికంగా, వైజ్ఞానికంగా ఏకమై విద్యారంగంలో సన్నిహితత్వం ఏర్పడినవారికి నేటి రాజకీయ విభేదాలు అంతరించిపోగలవు రాజకీయ విభేదాలు అంతరించేవరకి రాజ్యాంగతంత్రజ్ఞులు దాదాపు నిర్వ్యాపారులు కావలసి వుంటుంది.

తిరుపతిలో విశ్వకళా పరిషత్తు ఏర్పడాలని గాఢంగా వాంఛించిన మేము ఈనాడు మంత్రివర్గం సంకల్పించిన విశ్వకళా పరిషత్తును ప్రతిఘటించడానికి, ఒక్కటే కారణం రాష్ట్రాన్ని విద్యావిషయకంగా కూడా రెండు ప్రాంతాలుగా విభాగించిన, ఆంధ్రజాతి ఐకమత్యం వృద్ధిపొందదు. ఆంధ్రుల సర్వతోముఖాభివృద్ధి సాధ్యం గాదు. కనుక మంత్రివర్గానికి ఆంధ్ర శాసనసభకు మాదిక్కటే మనవి తిరుపతి-తిరుమలైలో శ్రీ వెంకటేశ్వరవిశ్వకళాపరిషత్తును తప్పక ఈజిల్లాలోనే స్థాపించండి అయితే ఇతరప్రాంత కళాశాలలను అనుబంధించే అవకాశం మాత్రం లేకుండా చేయండి కాశీ హిందూ విశ్వవిద్యాలయం లాగా - ఢిల్లీ, ఆగ్రా, శాంతినికేతన్ విశ్వవిద్యాలయాల్లాగా, మాత్రం ఏర్పాటుచేయండి; ఆంధ్రవిశ్వకళాపరిషత్తును, ఆంధ్రవిశ్వకళాపరిషత్తుగానే వుంచి, అనంతపురంలోనూ, మదనపల్లిలోనూ రెండు విశ్వకళాపరిషత్తు కేంద్రాలను స్థాపించండి అవసరమైతే గుంటూరులో కూడా మరొక విశ్వకళాపరిషత్తు కేంద్రాన్ని నెలకొల్పండి ఆంధ్రదేశంలోని అన్ని కళాశాలలను ఆంధ్ర విశ్వకళాపరిషత్తుకే అనుబంధించండి తిరుమలై-తిరుపతికి విశ్వకళాపరిషత్తును ఆదర్శ విశ్వకళాపరిషత్తుగా రూపొందించండి. ఇతర ప్రాంతాల కళాశాలలను అనుబంధించి శ్రీ వెంకటేశ్వరవిశ్వకళాపరిషత్తు అభివృద్ధి, విశాలాలకు బంధాలు కల్పించకండి

అప్పుడే గుంటూరు పురపాలకసంఘంవారు తమజిల్లా కొక విశ్వకళాపరిషత్తు కావాలని కోరుతున్నారు. నెల్లూరు, చిత్తూరు, కడప, కర్నూలు, అనంతపురం జిల్లాలన్నింటిలో వున్న కళాశాలల సంఖ్యకంటే ఒక్క గుంటూరుజిల్లాలో వున్న కళాశాలల సంఖ్య హెచ్చు. పది కళాశాలల కొక విశ్వకళాపరిషత్తును ఏర్పాటుచేయడం సాధ్యమైన, దాదాపు పధ్నాలుగు కళాశాలలున్న గుంటూరు జిల్లాకు ప్రత్యేక విశ్వకళాపరిషత్తును ఏర్పాటుచేయడం ఎందుకు సాధ్యంగాదు?

అమెరికాలో పలెగాని, బ్రిటన్‌లోపలెగాని ప్రత్యేక శాస్త్రాలకు ప్రత్యేక విశ్వకళాపరిషత్తులను ఏర్పాటు చేయవచ్చును ఆర్థిక స్తోమతనుబట్టి అట్టి విశ్వకళాపరిషత్తులను ఎన్నింటినైనా, ఎక్కడైనా స్థాపించుకోవచ్చును. అందువల్ల విద్యావిజ్ఞానాలవ్యాప్తికి ఎక్కువ అవకాశాలుండవచ్చును కాని ప్రభుత్వం సంకల్పించిన తిరుమలై-తిరుపతి విశ్వకళాపరిషత్తుకు ఆంధ్ర విశ్వకళాపరిషత్తుకు ఏవిధమైన వ్యత్యాసమూ వుండదు అట్టి పరిస్థితులలో రెండు విశ్వకళాపరిషత్తుల స్థాపన అనవసరమేగాక, ప్రజలపై అధికఆర్థికభారాన్ని మోపవలసివస్తుంది.

ఆంధ్ర మంత్రివర్గం ఈవిషయాలన్నింట్నీ గమనించి తిరుమలై-తిరుపతి విశ్వకళాపరిషత్తుకు ఒక విశిష్టతను, ప్రత్యేకతను సమకూర్చుటకు ప్రయత్నించాలి మంత్రివర్గంఎప్పటి వలె విధ్యుక్తిధర్మనిర్వహణలో విఫలమైతే ఆంధ్ర ప్రజాప్రతినిధులు, ప్రజలు ఈవిషయంలో శ్రద్ధ వహించవలసి వుంటుంది తిరుపతిలో ప్రత్యేక విశ్వకళాపరిషత్తు స్థాపనకు అవసరమైన సహాయంచేస్తూ, రాష్ట్రాన్ని విద్యా, వైజ్ఞానిక రంగాల్లో కూడా రెండుగా విభాగించడానికి జరిగే ప్రయత్నాలను ప్రతిఘటింపవలసి వుంటుంది అనంతపురం, మదనపల్లిలో ఆంధ్రవిశ్వకళాపరిషత్తు కేంద్రాలనుకూడా ఇప్పుడే ఏర్పాటు చేయడానికి వీలుగా ఆంధ్రవిశ్వకళాపరిషత్తు చట్టాన్ని సవరించడానికికూడా ప్రభుత్వం పూనుకునేటట్లు చేయాలి

ఈ సూచనలు ఏవీ ప్రభుత్వానికి సమ్మతం కానప్పుడు, ఆంధ్ర విశ్వకళాపరిషత్తునే ప్రత్యేక ఆధునికశాస్త్ర విశ్వకళాపరిషత్తుగా మార్చి శ్రీ వెంకటేశ్వర విశ్వకళాపరిషత్తుకే ఆంధ్రదేశంలోని అన్ని కళాశాలలను అనుబంధించండి తిరుమలై-తిరుపతికి విశ్వకళాపరిషత్తును ఆదర్శ విశ్వకళాపరిషత్తుగా రూపొందించండి. ఇతర ప్రాంతాల కళాశాలలు ఆంధ్ర విశ్వకళాపరిషత్తుతో అనుబంధించడానికి సమ్మతించవు కనుక నేటి వారి ప్రయత్నం చిత్తూరు, కడప, కర్నూలు, అనంతపురం, నెల్లూరుజిల్లాలకు విడిగా విశ్వకళాపరిషత్తును ఏర్పాటుచేస్తున్నారు. ప్రస్తుతం మద్రాసు విశ్వకళాపరిషత్తులో చేరివున్న రాయలసీమ కళాశాలలను అదేప్రకారం ఎంతోకాలం వుండడానికి వీలులేదు పశ్చాత్తాపానంతరం అయినా ఈ కళాశాలలను ఆంధ్రవిశ్వకళాపరిషత్తు వశం చేయకతప్పదు ఈ "ప్రమాదాన్ని" నివారించడానికిఆంధ్ర మంత్రివర్గం తిరుపతి విశ్వకళాపరిషత్తును, జిల్లా నుంచే ఏర్పాటు చేయడానికి నిశ్చయించింది రాయలసీమ కళాశాలలు తిరిగి ఆంధ్ర విశ్వకళా పరిషత్తులో రాయలసీమ-కొస్తా జిల్లాలనే విభాగంలోయి ఈ రెండు విశ్వకళాపరిషత్తుల స్థాపన అనవసరమేగాక, ప్రజలపై అధికఆర్థికభారాన్ని మోపవలసివస్తుంది.

ఆంధ్ర మంత్రివర్గం ఈవిషయాలన్నింట్నీ గమనించి తిరుమలై-తిరుపతి విశ్వకళాపరిషత్తుకు ఒక విశిష్టతను, ప్రత్యేకతను సమకూర్చుటకు ప్రయత్నించాలి మంత్రివర్గంఎప్పటి వలె విధ్యుక్తిధర్మనిర్వహణలో విఫలమైతే ఆంధ్ర ప్రజాప్రతినిధులు, ప్రజలు ఈవిషయంలో శ్రద్ధ వహించవలసి వుంటుంది తిరుపతిలో ప్రత్యేక విశ్వకళాపరిషత్తు స్థాపనకు అవసరమైన సహాయంచేస్తూ, రాష్ట్రాన్ని విద్యా, వైజ్ఞానిక రంగాల్లో కూడా రెండుగా విభాగించడానికి జరిగే ప్రయత్నాలను ప్రతిఘటింపవలసి వుంటుంది అనంతపురం, మదనపల్లిలో ఆంధ్రవిశ్వకళాపరిషత్తు కేంద్రాలనుకూడా ఇప్పుడే ఏర్పాటు చేయడానికి వీలుగా ఆంధ్రవిశ్వకళాపరిషత్తు చట్టాన్ని సవరించడానికికూడా ప్రభుత్వం పూనుకునేటట్లు చేయాలి

ఈ సూచనలు ఏవీ ప్రభుత్వానికి సమ్మతం కానప్పుడు, ఆంధ్ర విశ్వకళాపరిషత్తునే ప్రత్యేక ఆధునికశాస్త్ర విశ్వకళాపరిషత్తుగా మార్చి శ్రీ వెంకటేశ్వర విశ్వకళాపరిషత్తుకే ఆంధ్రదేశంలోని అన్ని కళాశాలలను అనుబంధించండి తిరుమలై-తిరుపతికి విశ్వకళాపరిషత్తు ఆదర్శ విశ్వకళాపరిషత్తుగా రూపొందించండి. ఇతర ప్రాంతాల కళాశాలలను అనుబంధించి శ్రీ వెంకటేశ్వరవిశ్వకళాపరిషత్తు అభివృద్ధి, విశాలాలకు బంధాలు కల్పించకండి

రంగారెడ్డిగారి ఎన్నిక

(1-వ పేజీ తరువాయి)

ప్రకటించారు.

రామకృష్ణరావుగారి అభినందనములు

ముఖ్యమంత్రి బి. రామకృష్ణరావుగారు రెడ్డిగారిని అభినందిస్తూ ముప్పై ఏళు కలిసి మెలిసి పనిచేయటం జరిగిందనీ, కుండ బ్రద్దలు కొట్టినట్లుగా మాటాడే స్వభావం శ్రీ రంగారెడ్డిగారిదనీ, పట్టుదల విషయంలో ఎంతో నిష్ఠాభిప్రాయాన్ని కలిగి ఉన్నా, విశాల హృదయులన్నారు.

తమకు పక్షపాతి తే, అన్యాయంగా పూర్తిగా వ్యతిరేకిస్తారనీ, అంతిమ తీరుచేత ఆ వ్యక్తిపట్ల స్వకీయభావాన్ని కలిగి ఉండరనీ, క్రమపద్ధతిలో కార్యక్రమాన్ని కొనసాగించటంలో, రెడ్డిగారు అందరికీ చిరపరిచితులేనన్నారు

కాంగ్రెసు అధ్యక్ష పదవిని జయప్రదంగా కొనసాగిస్తారని ఆశిస్తున్నామంటూ ఆత్మవిశ్వాసంతో అందరూ మూకుమ్మడిగా తత్వాలను విస్మరించి సమైక్యంగా కృషి చేయాలన్నారు.

రంగారెడ్డిగారి కృతజ్ఞత

అధ్యక్షులు రంగారెడ్డిగారు తమను ఎన్నుకున్నందు పట్ల అభ్యుదయ కృతజ్ఞతను వెల్లడిస్తూ తమమీద మితిమీరిన బాధ్యత పడిందనీ, సర్వశక్తులు ఆశీర్వదిస్తే బలంతోనూ, సభ్యులందరి సహకారంతోనూ, తమ కార్యక్రమాలు విఘ్నక్షోభరాన్నిచ్చి నిష్పందేహంగా నిర్వర్తించగలమన్నారు.

కాంగ్రెసు సంక్షేమాన్ని అందరియాటనిశ్చయము కృషిచేస్తామనీ, ప్రజాహామాన్యంతో సన్నిహితత్వాన్ని నెలకొల్పటానికి ప్రయత్నించాలనీ, ప్రదేశకాంగ్రెసు ఆ దేశాలకై ఎదురుచూస్తూ ఉండ వలసరం లేదనీ, కార్యక్రమాన్ని అమలు జరపటానికి పూనుకుంటే చాలనీ, కాలధర్మ పట్టాన్ని అనుసరించటానికి కాంగ్రెసువాదులంతా సంపూర్ణ సహకార అవసరమనీ, కాంగ్రెసు మనుగడకే ప్రమాదాన్ని తెచ్చే మనాతత్వాన్ని పూర్తిగా విడవమనీ, మనాభావాలను తూటెత్తిపోలెగొంచిపేసి, సమైక్యంగా కాంగ్రెసు సంస్థను పటిష్ఠం చేయటానికి కృషి పల్పలనివిజ్ఞప్తి చేశారు

శ్రీరామానందతీర్థ సేవకు ప్రశంస

ఎన్నికకు పూర్వం ముఖ్యమంత్రి రామకృష్ణరావుగారు అధ్యక్షుడు భాధ్యతను వదులుకున్న రామానందతీర్థగారు హైదరాబాద్ కాంగ్రెసుకూ, ప్రజలకూ చేసిన సేవను ప్రశంసిస్తూ తీర్మానాన్ని ప్రతిపాదించటం, రంగారెడ్డిగారు బలపరచటం, ప్రదేశ కాంగ్రెసు సభ్యులు ఏకగ్రీవంగా ఆమోదించటం జరిగింది క్రియలుకు వి. వి. రాజు, జగన్నాథరావుగార్లు కూడా ప్రశంసించారు.

పన్నెండు సంవత్సరాలు కాంగ్రెసు సంస్థకూ, ప్రజలకు చేసిన సేవను గుర్తిస్తూ, సంస్థాన ప్రజాపోరాటాన్ని దిగ్విజయంగా కొనసాగించి సందులకు వార్తాన్ని విలిబుస్తూ, ప్రజా పోరాట విషయంలో స్వామిజీ సేవ మరువరాదు అంటూ లిఖించి తిరిగివున్నదని తీర్మాన సంలో చేర్కొన్నారు

రాజీనామా లేఖ

శ్రీ రామానందతీర్థ తమ రాజీనామా లేఖను కార్యనిర్వాహక వర్గానికి అందజేస్తూ అధ్యక్ష పదవిని నిర్వహించాల్సిన బాధ్యతను కొన్ని నెలలుగా పదలించుకోవాలని తాము తలపోస్తున్నామనీ, ఏ రాజకీయ పార్టీకైనా ప్రభుత్వంలో ఉన్న వారికీ, పార్టీని నిర్వహిస్తున్నవారికీ సన్నిహిత సంబంధం ఉండటం అవసరమనీ, ప్రజలకు సంబంధించిన వివిధ విషయాలలో ఉభయశ్రేయ సంప్రదింపులు, సహకార భావం ఉండాలన్నారు.

తాము అధ్యక్షులుగా ఉన్నప్పుడు ఇది బాధ్యపడలేదనీ, అనేక ప్రధాన సమస్యలమీద ఇరువురకూ భేదాభిప్రాయాలు పొడచూపటం జరిగిందనీ యీ పరిస్థితిలో అధ్యక్షులుగా తాము ఉండటం భావ్యం కాదని భావించామనీ, అందువల్ల తమ నీ కార్యభారంనుంచి తప్పించాలని సెహ్రూకు విజ్ఞప్తి చేశామనీ, ఇటు ప్రభుత్వం, అటు కాంగ్రెసు సంస్థమధ్య పరస్పర సహృద్భావం నెలకొల్పటానికి వీలుగా తాము రాజీనామా ఇవ్వటం ఉత్తమమని తాము ఒప్పించామని పేర్కొన్నారు.

రామానందతీర్థ ప్రతికా ప్రతినిధులతో ప్రసంగిస్తూ, నూతన కార్యనిర్వాహకవర్గం జయప్రదంగా తమ విధులను నిర్వర్తించాలని ఆశిస్తూ భూదాన ఉద్యమవ్యాప్తికి తాము యీకాలంనుంచి కృషిచేస్తామనీ, భూదాన సేకరణలో పాటు ఆశయప్రాముఖ్యాన్ని వ్యాప్తిచేయటం జరుగుతుందన్నారు

"మూర్ఛిలెలాఖరు లోగా ఒకలక్షయకరాలు ప్రప్రథమంలో హైదరాబాదువాసులకు సమర్పిస్తాను" అన్నారు. కళాశాలల్లో ప్రారంభించి విద్యావ్యాప్తి విషయంలో కూడా ప్రత్యేక శ్రద్ధవహిస్తామన్నారు.

ఎన్నికకోసం శ్రీ రంగారెడ్డిగారికి మల్లప్పకొల్లూర్ గారుపూలమాల వేశారు. తెలు ఎన్నికలసంఘాన్నీ, పరిశీలనసంఘాన్నీ, పన్నెండు సంవత్సరాల కార్యనిర్వాహకవర్గ సభ్యులను ఎన్నుకోవాలని తిరిగి సమావేశమవుతారు

పిటిలను జరుగబోయేముందు రామానందతీర్థ తాము తిరిగి ఎన్నిక కావలసి వస్తుందనిభయపడి కన్నా సమీప సమయంలోనే రాజీనామా ఇవ్వటం ఉత్తమమని తాము తలచి రాజీనామా ఇవ్వడం వల్ల హైదరాబాదు కాంగ్రెసులో ఐకమత్యాన్ని నెలకొల్పడానికి తోడ్పడిన స్వామి రామానంద తీర్థాగారిని హృదయపూర్వకంగా అభినందిస్తున్నాము. శ్రీ రంగారెడ్డిగారి ఎన్నికవల్ల రాష్ట్ర మంత్రివర్గంలో కాంగ్రెసువాదులందరికీ సంపూర్ణ విశ్వాసం వున్నదని మరొకసారి ఋజువైనది. ప్రదేశ కాంగ్రెసు సంఘమూ, రాష్ట్ర మంత్రివర్గము సన్నిహిత సంబంధములను ఏర్పరచుకొని, రాష్ట్ర క్షేమాన్ని, ప్రజల శ్రేయస్సును, వారి అభ్యుదయాన్ని మనస్సులో పెట్టుకొని ఏకవిధానాన్ని అనుసరించడం అవసరమని కాంగ్రెసువాదులు గుర్తించుట అత్యంత శుభసూచకము.

కార్యనిర్వాహక వర్గం

సికింద్రాబాద్, జనవరి 18: హైదరాబాద్ ప్రదేశ్ కాంగ్రెసు సంఘ మాతాబాధ్యతులు శ్రీ కె. వి. రంగారెడ్డిగారు కార్యనిర్వాహకవర్గ పక్షులుగా పన్నెండు పేర్లజాబితాను ఇవాళ ప్రకటించారు. మరో ఎనిమిది మంది పేరను కల్యాణి కాంగ్రెసు మహాసభా సంతరం ప్రకటిస్తామని వారాన్నారు.

ప్రధాన కార్యదర్శి, కోశాధికారి పేర్లను, కాంగ్రెసు ఎన్నికలసంఘం, పరిశీలన సంఘం సభ్యులపేర్లనూకూడా మహాసభానంతరం ప్రకటిస్తామన్నారని యు. పి. ఐ. విలేఖరి వ్రాస్తున్నాడు

కాంగ్రెసు అధ్యక్షులు పండిత నెహ్రూ తమకు వ్రాసిన లేఖాంశాలను వివరిస్తూ ముఖ్యమంత్రిని అధ్యక్షులుగా ఎన్నుకోరాదనీ, ఏమంత్రికూడ అధ్యక్షుడుగా ఎన్నిక కావటాన్ని హర్షించమనీ, అయితే హైదరాబాదు విషయంలోమటుకు మంత్రి విషయములో అంతగా పట్టింపుపట్టమనీ నెహ్రూ వ్రాశారని స్వామి రామానందతీర్థ పల్లడించినట్లు తెలుస్తోందని కూడా పేర్కొన్నారు.

హిందీ ప్రచారాభివృద్ధి

మార్గాలపరిశీలనకుకమీషన్

ఐదేళ్లతర్వాతయేర్పాటుచేయబడు తుందనిరాష్ట్రగవర్నరుప్రకటన

విజయవాడలో హిందీగ్రంథాలయ భవనానికిత్రివేది శంకుస్థాపన

(ఆంధ్రపత్రికవిలేఖరి)

విజయవాడ, జనవరి 17: దక్షిణ దేశంలో హిందీప్రచారం తప్పక జరిగి తీరుతుంది. అయితే కొంతసమ్మిగా జరుగుతున్నది. ఇంగ్లీషును ఒక్కసారిగా తీసివేసి దానిస్థానంలో హిందీని ప్రదేశపెట్టటంతులభించగాదు మనకు పాఠ్యపుస్తకాలు, ఇంకా యితర పుస్తకాలకొరత వున్నది ఏమైనా విదేశీయ అనంతరం ఒక కమిటీ మన నియమింపబడి హిందీ అభివృద్ధిని గూర్చి విచారిస్తాడు" అని రాష్ట్ర గవర్నరు శ్రీ చందూలాల్ త్రివేదిగారు ఈ ఉదయం ఆంధ్రరాష్ట్ర హిందీ ప్రచారసంఘంవారి హిందీగ్రంథాలయ భవనానికి శంకుస్థాపనచేస్తూ చెప్పారు. హిందీప్రచారసంఘంవారు చేస్తున్నకృషిని అభినందిస్తూ, యిక ముందునూడి ప్రజలకు ఎక్కువగా సేవచేయగలరని ఆశిస్తున్నామని అన్నారు. "స్వాతంత్ర్య సమరార్జనానంతరం మనదేశాన్ని ఆర్థిక, రాజకీయ తదితరసమస్యలు ఎన్నో ఎదుర్కొంటున్నవి. వీటి పరిష్కారానికి మనదేశ శాసనకర్తలు పూనుకుని కృషి చేస్తున్నారు. అదేవిధంగా ఆంధ్రరాష్ట్రావతరణ అనంతరంగూడ మనకు ఎన్నో సమస్యలున్నవి. మన సంవిధాన ప్రణాళిక అమలుజరపటం మొదలుగాగల ఎన్నో సమస్యలను పరిష్కరించుకొనుటకు కృషిజరుపుతున్నాం దీని ఎక్కడికి విల్లివప్పటికి ముందు అక్కడిసమస్యలనుగూర్చి విచారిస్తుంటాను. మన సమస్యలన్నింటిని ఒకదానితర్వాతఒకటి పరిష్కరించుటకు కృషిచేయాలిగాని, తొందరపడి అన్నీ ఒక్కసారిగా పూనుకుంటే, మనం అభివృద్ధిని సాధించలేము మనకు పట్టుదల, ధైర్యంవుండాలి అప్పుడే మన ఆశయాలను సాధించుటకు వీలుపడుతుంది. మనమంతా కష్టపడి కృషి చేయాలి" అని గవర్నరు ఉద్బోధించారు.

ఆంధ్రరాష్ట్ర హిందీ ప్రచార సంఘం తరపున శ్రీ ఉన్నవ రాజగోపాలకృష్ణయ్యగారు గవర్నరుగారికి స్వాగతపత్రం సమర్పించారు.

బాబూజీ (ప్రేరణబలగ (ప్రారంభించబడిన హిందీవిద్యాప్రచారం ఆంధ్రదేశంలో 85 సంవత్సరాల క్రితం ప్రారంభమై, కొన్నిలక్షలమంది స్త్రీ పురుషులు హిందీని నేర్చుకొని పరీక్షలలో ఉత్తీర్ణులయ్యారని, ఈనాడు హిందీలో కథలు, కావ్యాలు పాటలు, పద్యాలు వ్రాయగలసమర్థులుఆంధ్రదేశంలో తయ్యారయ్యారని పేర్కొన్నారు

ఈనాడు ప్రభుత్వములు హిందీ, ఇంగ్లీషు భాషలపట్ల అవలంబిస్తున్న వైఖరివలన ఇంతలో ఇంగ్లీషుకుగలఅధ్యక్షము హిందీకి రాకలదనే నిష్కర్షకలగడంలేదని, హిందీ ప్రచారమునకు తగినంత ప్రోత్సహ మివ్వబడలేదని, ఇందువలన హిందీ ప్రచారకులలో కొంత నైరాశ్యం కలుగజేస్తున్నదని పేర్కొన్నారు. నేడుపాఠశాలలో హిందీబోధనకు తగినస్థానము ఇవ్వబడలేదని, రాజ్యాంగచట్టంలో నిర్ణయింపబడిన విధంగా యింగ్లీషు స్థానమును హిందీ, మాతృభాషలు పూర్తిగా కృషిచేయవలసిందిగా గవర్నరుగారిని కోరారు.

యీనాడు ఆంధ్రరాష్ట్ర హిందీ ప్రచార సంఘంవారి ఆధ్వర్యంలో 1250 హిందీ శిక్షణశిబిరములు, 988 హైస్కూళ్లు, 65 కళాశాలలు వుండి 10,00,000 మంది హిందీ నభ్యసించి, 2,00,000 హిందీ పరీక్షలకు హాజరైనారు. 8000 రాష్ట్రభాషావిశారదులు 1800 ప్రచారకులు వున్నారని, 200 పరీక్షా కేంద్రాలున్నవని వారు పేర్కొన్నారు.

హిందీ ప్రచారక విద్యాలయ విద్యార్థులు, ఉపాధ్యాయుల తరపున శ్రీ ఘోషచంద్ర అట్టీగారు ఒక స్వాగతపత్రాన్ని సమర్పిస్తూ 1932 లో విజయవాడలో హిందీ ప్రచారక విద్యాలయం ప్రారంభింపబడి 5365 మంది రాష్ట్రభాషా విశారద, రాష్ట్రభాషా ప్రవీణ, హిందీప్రచారక పరీక్షలలో ఉత్తీర్ణులయ్యారని, ఈనాడు 41మంది విద్యార్థులున్నారని పేర్కొన్నారు.

గవర్నరు శ్రీ త్రివేదిగారు హిందీ పైపురైటింగు, షార్టుహాండు తరగతులకు ప్రారంభోత్సవం చేశారు.

పార్లమెంటు సభ్యులు శ్రీ జి. వి. మావలంకర్, ఆంధ్ర విద్యామంత్రి యస్. వి. జి. భట్టాచార్య రామారావు, దక్షిణభారత హిందీ ప్రచారసభ కార్యదర్శి శ్రీ మోటూరు సత్యనారాయణగారు తదితరులు సభాకాంక్షలు వంపించారు.

సంపా

కోర్టులకు ఆభరణాలకు ఖర్చు పెట్టేకన్నా సహకార బ్యాంకుల్లో దాచుకుంటే మంచిది

సహకార బ్యాంకు సన్మాన సభలో గవర్నరు శ్రీ త్రివేదీ వుద్బోధ

విజయవాడ, జనవరి 17: ప్రస్తుతం భారతదేశం, ఆంధ్ర రాష్ట్రం బీద ప్రాంతాలే. అయినప్పటికీ మన అభివృద్ధికి కావలసిన అవకాశాలు చాలా వున్నాయి. మన గ్రామాలలో ప్రజలు మండి మన సహకార బ్యాంకులకు డిపాజిట్లు పంపాదించటానికి కృషి చెయ్యాలి మన ప్రజలు ఎక్కువ మొత్తాన్ని కోర్టువ్యవహారాలకు, మరి కొంతమొత్తాన్ని ఆభరణాలకు ఖర్చు పెట్టుతున్నారు. ఈ రెంటిని తగించి ప్రజలు పొదుపును అలవరచుకుంటే మనవరపతి బ్యాంకులకు కావలసినంతమొత్తములు డిపాజిట్లుగా లభించగలవు" అని ఆంధ్ర గవర్నరు శ్రీ చందూలాల్ మాధవ్ లాల్ త్రివేది ఈ ఉదయం ఆంధ్రరాష్ట్ర సహకార బ్యాంకువారి సన్మానానికి సమాధానంగా చెప్పారు.

అంగరక్షకుడు శ్రీ భగవాన్ దాసు, జిల్లా కలెక్టరు శ్రీ పి. వి. వైద్యనాథన్, పోలీసు సూపరింటెండెంటు శ్రీ యస్. రామయ్యపిళ్లై, తదితరులు పెంటరాగా గవర్నరు ఈ ఉదయం ఈ సన్మానాన్నందుకొనుటకు బ్యాంకు అధ్యక్షులు శ్రీ బిక్కిన వెంకటరత్నం, సహకార సంఘాల రిజిస్ట్రార్ శ్రీ సుబ్రహ్మణ్యం వాయుడు తదితరులు స్వాగత మిచ్చారు.

శ్రీ బిక్కిన వెంకటరత్నంగారు గవర్నరు గారికి సన్మానపత్రాన్ని సమర్పిస్తూ పురపాలక సంఘాలు, జిల్లా బోర్డులు, ప్రభుత్వం కొత్తగా విధించే తదితర సంస్థలనుండి నిధులను ఈ సహకార బ్యాంకులలో డిపాజిట్ చేయవలసియున్నదని ప్రభుత్వం ఉత్తర్వులు చెప్పే శైలవదశలో నున్న ఈ రాష్ట్ర సహకార బ్యాంకుకు అగ్రస్థానం తగిన డిపాజిట్లు లభించగలవు. ఇటువంటి దర్శ ముద్రాసురాష్ట్ర సహకార బ్యాంకు ప్రారంభ సమయంలో తీసుకొనబడిందని వారు సూచించారు.

రిజర్వుబ్యాంకునుండి వ్యవసాయ ఋణాలకు రు 75 లక్షలు, ఇంపీరియలు బ్యాంకునుండి ఎరువులకొనుగోలు విక్రయాలకు గాను రు. 80 లక్షల ఋణము, రాష్ట్ర సహకార బ్యాంకు యిస్తించుటలో ఆంధ్రప్రభుత్వం హామీయిచ్చినందుకు తమ కృతజ్ఞతలు తెలిపారు. చెన్నపురి సహకార సంఘాలకు ఋణాలు ఇవ్వడానికి ప్రభుత్వం నుండి రు 10 లక్షల ఋణం కావాలని రాష్ట్ర సహకార బ్యాంకు కోరిందని ఈ విషయం ప్రస్తుతం ప్రభుత్వ పరిశీలనలో నున్నదని, త్వరలో ఈ ఋణం లభించినట్లయితే బాగా అవసరపడుతున్న చెనేతపారిశ్రామికులకు రాష్ట్ర బ్యాంకుకు సహాయం లభించగలదని చెప్పారు.

గవర్నరు త్రివేదిగారు సమాధానం చెప్పుతూ 25 సంవత్సరాల క్రితం సహకారోద్యమంతో తమ సంబంధం పడుటకున్నప్పటికీ, ఒకసారి ఈ ఉద్యమంతో సంబంధం వున్నట్లయితే ఎల్లప్పుడూ సంబంధం వున్నట్లేనని చెప్పారు.

ఆంధ్రరాష్ట్రావతరణతో పాటుగా ఎన్నో కొత్తసంస్థలు ప్రారంభ మవుతున్నవి, అటువంటివి ప్రధానంగా ఎన్నో సమస్యల పెడర్కొనవలసి వుంటుందని వారు చెప్పారు." ప్రస్తుతం యీ బ్యాంకు పెడర్కొంటున్న ముఖ్య సమస్య డిపాజిట్లు వృద్ధిచేసుకొనుట. ఇందుకై ఈ ఉద్యమంలో వున్న ప్రతి వారు ఎంతో కృషి చెయ్యవలసి వుంటుంది. సహకార బ్యాంకుల వివిధ దశలలోను డిపాజిట్లు సంపాదించుటకు విశేషకృషి చెయ్యాలి. సహకార బ్యాంకులకు విభులు ప్రభుత్వ ఉత్తరువులవలనకంటె సహకారభావంతో పనిచేయడం సమంజసం. ఈ విషయంలో ఈ బ్యాంకు అధికారులు తీసుకొనవలసిన కార్యక్రమం తెలుసుకొనగోరుతున్నాను, అని అన్నారు."ముఖ్యంగా గ్రామీణ ప్రజలనుండి డిపాజిటు సంపాదించాలి గ్రామాలలోనున్న ధనాన్ని ఈ సహకారోద్యమంలో సక్రమ తీసుకొనేటట్లు ప్రచారం అవసరం"అని వారు చెప్పారు. ఇంకా ఇలా అన్నారు: "పంజాబులో ప్రాథమిక సహకారబ్యాంకులు తమ గ్రామీణ ప్రజలనుండి డిపాజిట్లు సేకరించి, రాష్ట్ర బ్యాంకునుండి ఋణాలు తీసుకొనుటకు ఒడులుగా, వినియోగానికి రాష్ట్ర బ్యాంకుకు ఋణాలు విస్తుంటాయి. ఇందువలన రాష్ట్రబ్యాంకుపై ఒత్తిడి తగ్గుతుంది. ధనవంతమైన మన దేశాలలో ఈ పద్ధతి అవలంబించబడటం చాలా అభిలషణీయం.

ఇటువంటి సహకార బ్యాంకులలో మొత్తాలను అందరికి అప్పజెప్పటానికి ప్రిలిమినరీ, ముంచి, సమర్థమైన వారు అధికారులుగా వుండాలి ఈ బ్యాంకు అధికారిలు, డైరెక్టరు తి లో తెలు ఒక సంఘంగా ఏర్పడి కోటాలు నిరియించుకొని పట్టుదలగా డిపాజిట్లు సేకరించుటకు ప్రతిన బూనాలి "అని వారు ఉద్బోధించారు.

బ్యాంకువారు అడిగిన సహాయాన్ని యింతవరకు వీలయినంత వరకు ప్రభుత్వం చేస్తూనే వున్నదని, ఎప్పుడూ వ్యాయమైన సహాయం తప్పక చేస్తుందని, అయినా భారమంతా నిర్వాహకుల మీద వున్నదని చెపుతూ. డిపాజిట్లు రాబడి నిరాశ చెందవలదని, డిపాజిట్లు తప్పక రాగలవని ఇందుకు అందరు కృషి చేయాలని గవర్నరు త్రివేది ఉద్బోధించారు.

శ్రీ కళావెంకట్రావుగారు వందన మలు సమర్పిస్తూ ఆంధ్రదేశంలో ఏదితక్కువయినా ఉత్సాహం, ఆశాభావాలకు మాత్రం కొరవలేదని, చెప్పారు ఈ బ్యాంకు ప్రభుత్వంతో పోటీ చేయవలసి వస్తుందని, ఋణాలకు ప్రభుత్వం 4%వడ్డీ యిస్తామంటున్నారని, బ్యాంకు 8 3/4% మాత్రం యిస్తున్నదని, ఇందువలన కొంత సహాయం ప్రభుత్వం నుండి కావాలని కోరారు.

చేనేతకు త్రగురక్షణ:

శ్రీ త్రివేదీ హామీ

"దక్షిణ దేశంలోను, ముఖ్యంగా ఆంధ్రదేశంలోను చేనేత పారిశ్రామికులు చాల దుస్థితిలో నున్నారు. వారి దుస్థితిని తొలగించుటకు ప్రభుత్వం కృషి చేస్తున్నది. ఇంతవరకు కొన్ని పథకాలు అమలు జరుగుతున్నవి. యిక ముందు అమలు జరగగలవు" అని ఆంధ్ర గవర్నరు శ్రీ చందూలాల్ మాధవ్ లాల్ త్రివేది ఈ ఉదయం యిక్కడ ఆంధ్రరాష్ట్ర చేనేత సహకార సంఘాలరిజిస్ట్రార్ శ్రీ సుబ్రహ్మణ్యం వాయుడు తెదితెలుపు స్వాగత మిచ్చారు.

శ్రీ బిక్కిన వెంకటరత్నంగారు గవర్నరు గారికి సన్మానపత్రాన్ని సమర్పిస్తూ పురపాలక సంఘాలు, జిల్లా బోర్డులు, ప్రభుత్వం కొత్తగా విధించే తదితర సంస్థలనుండి నిధులను ఈ సహకారబ్యాంకులలో డిపాజిట్ చేయవలసియున్నదని ప్రభుత్వం ఉత్తర్వులు చెప్పే శైలవదశలో నున్న ఈ రాష్ట్ర సహకారబ్యాంకుకు అగ్రస్థానం తగిన డిపాజిట్లు లభించగలవు. ఇటువంటి దర్శ ముద్రాసురాష్ట్ర సహకారబ్యాంకు ప్రారంభ సమయంలో తీసుకొనబడిందని వారు సూచించారు.

రిజర్వుబ్యాంకునుండి వ్యవసాయ ఋణాలకు రు 75 లక్షలు, ఇంపీరియలు బ్యాంకునుండి ఎరువులకొనుగోలు విక్రయాలకు గాను రు. 80 లక్షల ఋణము, రాష్ట్ర సహకార బ్యాంకు యిస్తించుటలో ఆంధ్రప్రభుత్వం హామీయిచ్చినందుకు తమ కృతజ్ఞతలు తెలిపారు. చెనేత సహకార సంఘాలకు ఋణాలు ఇవ్వడానికి ప్రభుత్వం నుండి రు 10 లక్షల ఋణం కావాలని రాష్ట్ర సహకార బ్యాంకు కోరిందని ఈ విషయం ప్రస్తుతం ప్రభుత్వ పరిశీలనలో నున్నదని, త్వరలో ఈ ఋణం లభించినట్లయితే బాగా అవసరపడుతున్న చెనేతపారిశ్రామికులకు రాష్ట్ర బ్యాంకుకు సహాయం లభించగలదని చెప్పారు.

గవర్నరు త్రివేదిగారు సమాధానం చెప్పుతూ 25 సంవత్సరాల క్రితం సహకారోద్యమంతో తమ సంబంధం పడుటకున్నప్పటికీ, ఒకసారి ఈ ఉద్యమంతో సంబంధం వున్నట్లయితే ఎల్లప్పుడూ సంబంధం వున్నట్లేనని చెప్పారు.

ఆంధ్రరాష్ట్రావతరణతో పాటుగా ఎన్నో కొత్తసంస్థలు ప్రారంభ మవుతున్నవి, అటువంటివి ప్రధానంగా ఎన్నో సమస్యల పెడర్కొనవలసి వుంటుందని వారు చెప్పారు." ప్రస్తుతం యీ బ్యాంకు పెడర్కొంటున్న ముఖ్య సమస్య డిపాజిట్లు వృద్ధిచేసుకొనుట. ఇందుకై ఈ ఉద్యమంలో వున్న ప్రతి వారు ఎంతో కృషి చెయ్యవలసి వుంటుంది. సహకార బ్యాంకుల వివిధ దశలలోను డిపాజిట్లు సంపాదించుటకు విశేషకృషి చెయ్యాలి. సహకార బ్యాంకులకు విభులు ప్రభుత్వ ఉత్తరువులవలనకంటె సహకారభావంతో పనిచేయడం సమంజసం. ఈ విషయంలో ఈ బ్యాంకు అధికారులు తీసుకొనవలసిన కార్యక్రమం తెలుసుకొనగోరుతున్నాను, అని అన్నారు."ముఖ్యంగా గ్రామీణ ప్రజలనుండి డిపాజిటు సంపాదించాలి గ్రామాలలోనున్న ధనాన్ని ఈ సహకారోద్యమంలో సక్రమ తీసుకొనేటట్లు ప్రచారం అవసరం"అని వారు చెప్పారు. ఇంకా ఇలా అన్నారు: "పంజాబులో ప్రాథమిక సహకారబ్యాంకులు తమ గ్రామీణ ప్రజలనుండి డిపాజిట్లు సేకరించి, రాష్ట్ర బ్యాంకునుండి ఋణాలు తీసుకొనుటకు ఒడులుగా, వినియోగానికి రాష్ట్ర బ్యాంకుకు ఋణాలు విస్తుంటాయి. ఇందువలన రాష్ట్రబ్యాంకుపై ఒత్తిడి తగ్గుతుంది. ధనవంతమైన మన దేశాలలో ఈ పద్ధతి అవలంబించబడటం చాల

మిల్లులు తయారుచేసే వస్త్రముల వెడల్పు

86 అం॥ లకు మించనివ్వరాదని చేనేత కాంగ్రెసు అభ్యర్థన

ఏలూరు, జనవరి 14: చేనేత పరిశ్రమ శాస్త్రీయ రక్షణకు చీరెలు, ధోవతులు, తయారు చేయునివ్వకుండా మిల్లులపై నిషేధం విధించాలని కార్మికరక్షణ దృష్టిగా 86 అంగుళాల వెడల్పు మించకుండా మాత్రమే మిల్లులను వస్త్రములను ఉత్పత్తి చేసుకోనివ్వాలనీ కోరుతూ జ. గో. జిల్లా చేనేత కాంగ్రెసు తరఫున అధ్యక్షులు శ్రీ శాస్త్రి కోటి వీరయ్యగారు వస్త్ర నియంత్రణ పరిశ్రమ సంఘం వారికి విన్న విపుట ఒక విజ్ఞప్తి పత్రం పంపించారు.

ఏలూరుకు రాక

భారత ప్రభుత్వంచే నియమింపబడిన వస్త్ర పరిశ్రమ విచారణ కమిటీ సభ్యులు నిన్న ఉదయం మెయిలులో విజయవాడ నుండి యిచ్చటికివచ్చారు. శ్రీయుతులు విశ్వనాథన్ (కాయిర్మన్) కె. సి. జాబన్, బి. యస్. తివారీ, ప్రొఫెసర్ ఆర్. కాలకృష్ణ, యస్. పి. జోషీ, యం. యస్. రామనాథ్ సెక్రటరీ, వారిలో వున్నారు. శ్రీ ప్రకాశటాయ్య (యం. యల్. ఎ.) శ్రీ జి. పున్నయ్య, (రీజనల్ మార్కెటింగ్ ఆఫీసర్) విజయవాడ నుండి వీరితో వచ్చినవారు. స్థానిక జ. గో.-అసోసియేటెడ్ డిస్ట్రిబ్యూటర్ రిజిస్ట్రారు కె. మహమ్మదు హుస్సేను, రీజనల్ మార్కెటింగు ఆఫీసరు టి. జోశ్వర్ శర్మగార్లున్నూ, చేనేత కాంగ్రెస్ సహకార శాస్త్రిగారి వీరయ్య, కార్మికులు రాజమిరయ్య, జానపల్లి వీరన్నగార్లు యింకా అనేకమంది చేనేత కార్మికులు ఏలూరు స్టేషనులో వీరికి ఘనమయిన స్వాగతం యిచ్చారు.

ఉదయం గం. 9 లు. మొదలుకొని మధ్యాహ్నం గం 1 వరకు కమిటి సభ్యులు ఏలూరు మున్సిపిలిటీ, ఫ్యాక్టరీ, రామచంద్రరావు పేటలలో చేనేత పారిశ్రామికుల యిండ్లు, వారి పరిస్థితులు, తయారవుతున్న వస్త్రాలను తనిఖీ చేశారు. మరియు ఏలూరు చేనేత సహకార సంఘం, కో-ఆపరేటివ్ యంపోరియంలను వెళ్లి వాటిలో అమ్మబడుతున్న చేనేత వస్త్రాల ధరలను తెలుసుకున్నారు. ఏలూరుకు 8 మైళ్ల దూరములో వున్న నందిగామలను గ్రామంకూడా వెళ్లి అక్కడి చేనేత వారి పరిస్థితులను, సహకార సంఘంలో తయారవుతున్న వస్త్రాలను పరిశీలించారు.

పాయింట్రెస్ No. 8. లకు కమిటీ

సభ్యులు శ్రీ కాంగ్రెసు ముప్పిడి వెంకటయ్య, బంగారయ్య, యల్ గోపి జిల్లా చేనేత కాంగ్రెస్ సహకార శ్రీ శాస్త్రిగారి వీరయ్యగారు ఒక విజ్ఞప్తి పత్రం వారికి సమర్పించారు. మొదలాండెమలో పుదయారెంచిన చేనేత వారి దుస్థితి, చీరలు ధోవతులను రీజర్వు చేయుట, మిల్లులకు పన్నుయి కాబడుతున్న వరలక్ష్మి సూలను చేనేత పరిశ్రమకు సప్లయి చేయుట, కొందలను విషయాలపై పాయింట్రెస్ No. 6. ల వరకు తర్వలో కమిటీ సభ్యులంతా ఏలూరు నుండి కాలేజు వెళ్ళారు.

జ. గో. జిల్లా చేనేతకాంగ్రెసు వారు సమర్పించిన విజ్ఞప్తి పత్రంలో తెలిపిన అంశాలు కలవు:

"గత 2 సంవత్సరాలుగా చేనేతవారి పరిస్థితి దినదినగండంగానున్నది. పలు పలు, భిక్షాటనం మొదలెట్టారు. ఈ జిల్లాలో సి 24 వేల మగ్గాలున్నాయి 58 చేనేత సహకార సంఘాల్లో 16 వేలమంది చేనేతలు. తయారైన వస్త్రము విడుదలకావడంలేదు. పెట్టుబడి లేక సంఘాలు మూలధనరాహిత్యం చేయలేకపోతున్నవి. చేనేతపారిశ్రామికుడు సెలవు 15 రూ.లు జాటి సంపాదించలేకపోతున్నాడు.

కేంద్రప్రభుత్వంవారు 8 తరగతులు వస్త్రములు కొటాయించినా పరిస్థితి యేమీ బాగుపడలేదు. చీరెలు, ధోవతులు చేనేతకు పూర్తిగా కొటాయించాలన్న సుదాసు, ఆంధ్ర ప్రభుత్వాల కోర్కెను కేంద్రం శ్రద్ధతో చూడలేదు కనుక దిగువ కనుపరచిన కొన్ని సూచనలు అమోదించి ఆచరణలో ఫలితం కలుగగలదని సూచిస్తున్నాము.

కార్మికరక్షణగా చేనేత కు చీరెలు, ధోవతులు కొటాయిస్తు మిల్లులపై నిషేధంవిధించాలి. అయితే దీని వలన శాశ్వతరక్షణకలుగదు. ఎందువలన మిలువలో 45, 50, 54, అంగుళ వరకు వెడల్పుగల మగ్గాలు కొనులను పుత్పత్తిచేస్తారు. ఇవి చీరెలు, ధోవతుల అవసరాలకు సరిపోతాయి. కనుక మిల్లులలో 86 అం॥ లకు మించకుండా మాత్రం పుత్పత్తిచేసుకోనివ్వాలి ఇది శాశ్వతరక్షణకాగలదు. మరు మిల్లులకు వరఫరా చేసేధరలకే చేనేతవారికిస్తిం చాలి. అప్పుడు చేనేతవస్త్రాలు యింకా చౌకగా అమ్ముడుపోతాయి. చేనేత మగ్గాలన్నిటిని నిర్బంధంగా సహకార సంఘాలలో చేర్పించాలి. లేదా చేనేతకు కొనలసిన నూలు వరఫరా బాధ్యత సహకారసంఘాలకైనా యివ్వాలి. చేనేతవస్త్రాలపై అమ్ముకం పన్ను లేకుండరాదు. చిన్న ఎత్తున పడుకు యూనిట్లు పెంచాలి

వివిధ అంశాలు పరిశీలించి న్యాయం చేకూర్చవలసిందిగా ప్రభుత్వానికి విజ్ఞప్తి చేయుచున్నాము అభ్యర్థిస్తున్నాము

చేనేత సహకార సంఘాలు

సభ్యులుగా చేరదలచిన వారికి సూచనలు

విజయవాడ, జనవరి 15: ఆంధ్రరాష్ట్ర చేనేతకాంగ్రెస్ కార్యదర్శి శ్రీ ప్రకాశటాయ్యగారిలా ప్రకటిస్తున్నారు.

"చేనేత సహకారసంఘాలలో సభ్యులుగా చేరదలచిన చేనేత పారిశ్రామికులకు అవసరమగు జాబితాధనమును నిధిలేని అప్పుగా యిచ్చుటకు యీ శాఖకు రు 8,21,000 లు కేటాయించి ప్రత్యేకంచబడినవి."

"పని చేయుచున్న సంఘాలలో నేడు వారికి తలకు రు 25-లు యివ్వబడును. త్రోతిగా సంఘాలు దేరుటకు చేసినకొనుటకు తలకు రు 18-12-0 లు యివ్వబడుతుంది. మిగతా రు 6-4-0 చేనేతపారిశ్రామికుడు చెల్లించుకోవాలి."

"ఆంధ్రరాష్ట్రములో యిప్పటికే 686 చేనేత సహకారసంఘాలు అన్ని ప్రధాన చేనేతకేంద్రాలలోను యేర్పడివున్నాయి. అందువల్ల త్రోతసంఘాలు కొనాలని ప్రయత్నించుట కంటే, వున్న సంఘాలలో ఆయా కేంద్రాలలోని చేనేతపారిశ్రామికులు చేరినిగా సభ్యులుగా చేరుటకు ప్రయత్నించాలి"

"ప్రస్తుతం పనిచేస్తున్న చేనేత సహకార సంఘాలలో సభ్యులుగా చేరదలచిన చేనేత పారిశ్రామికులు ఆయా సంఘాలకు వరభాగస్తులు పంపుకోవాలి. ఆయా సంఘాల డైరెక్టర్ బోర్డులు వెంటనే సహకారమై దరఖాస్తులు పంపుకొన్న చేనేత పారిశ్రామికులను సభ్యులుగా చేర్చుకొనుట కంగీకరిస్తూ, అందు కవసరమైన వాటాధనము తలకు 25 రూపాయల చొప్పున, ఆ ఏరియా సహకార సంఘాల డివ్యూటి రిజిస్ట్రారుకు దరఖాస్తులు పంపుకోవాలి త్రోతసంఘము సంతృప్తికరముగా పనిచేయుటకుగల అవకాశాలను పరిశీలించిన మీదట రిజిస్టరు చేయబడుతుంది. ఇది మొత్తంపై కొంత ఆలస్యములో కూడుకొన్నదని. దీనికనుగుణముగా అంధ్రకు వాటాధనం క్రింద కేటాయించి నిధి నుండి చేటాయించబడిన రూ. 8,21,000 లను 1954 మార్చి 31 వ తేదీలోపల వినియోగించుకోవడం చేనేత పారిశ్రామికుల కర్తవ్యము.

శివపంచాక్షరీ నామ సప్తాహం

మంగళగిరి, జనవరి 16: గుంటూరు తాలూకా పెదకాకాని శ్రీ గంగాధిపురాంబా మల్లేశ్వరస్వామివారి శివక్షేత్రములో ప్రతియేడు జరుపుచున్న శివపంచాక్షరీ నామ సప్తాహము కోటి పంచకపూజ సహస్రఘటాభిషేకము, అతిరుద్రయాగము మహా త్రిశతము లు మూర్చి 8 వ తేదీ నుండి 31 వరకు జరుగును. భక్తులంతా మామూలుగా విరళములయిచ్చి తోడ్పడవలయునని వీడలకు విరళాలన్నా దానములకు, కార్యక్రమ పంపు కార్యవర్గమువారు విజ్ఞప్తి చేస్తున్నారు. (స్వ. వి.)

వేలాది ప్రజలను ఆకర్షిస్తున్న ప్రదర్శన

కల్యాణి కాంగ్రెసు విశేషం

కాంగ్రెస్ నగర్ (కల్యాణి) జనవరి 17. నిన్న ముఖ్యమంత్రి డా॥ బి. సి. రాయ్ ప్రారంభించిన పారిశ్రామిక ప్రదర్శనము వేలాదిప్రజలను ఆకర్షిస్తున్నది ప్రదర్శనశాలలయిదుట అన్ని అంతస్తులవారు అన్ని వృత్తులవారు, పురుషులు స్త్రీలు పిల్లలు కిటకిట లాడుతున్నారు ఈ శాలల అలంకరణాలు యింకా పూర్తికాలేదు. ప్రేక్షకులను అదుపులో పెట్టడం వాలంటీర్లకు కష్టసాధ్యమవుతున్నది.

ఈ ప్రదర్శనలో అత్యంత ఆకర్షణీయమైనది 'గాంధి మందిరము.' ఇక్కడి గాంధిమహాత్ముని సంపూర్ణ చరిత్రను చిత్రములద్వారా, నమూనాలద్వారా ప్రదర్శిస్తున్నారు. దక్షిణ ఆఫ్రికానుండి భార్యా సహితంగా బొంబాయివచ్చిన జాటిమండి ఆయన పాగించిన వివిధ పోరాటాలను కన్నుల కగపడేటట్లు చేశారు. ఈ విభాగంలో ప్రచండచరిత్రను, ఆదికాలమునుండి యిప్పటివరకు మానవుడు పొందిన వివిధ పరిణామాలను పక్షిచే చిత్రాలుగూడా 300 వున్నాయి. 6 వేల సంవత్సరాల పర్యంతము మానవుల జీవితచరిత్ర ఈ చిత్రములు ద్వారా మనకు తెలియగలదు మానవుని వికాంతి కొనుకర్యమునకు, తోడిమానవులతో సఖ్యంగావుండే సహజ ప్రవృత్తి తొలిన ప్రాముఖ్యం యిస్తూ ఇవి మానవుని పూర్వ పరిత్యంవల్ల అశ్లాఘనం వల్ల యెలా విమ్మయిపోయినదో ఈ చిత్రాలు మనకు స్పష్టం చేస్తున్నవి.

ప్రదర్శన కమిటివారు గ్రామ పరిశ్రమలకు, కుటీరపరిశ్రమలకు ప్రత్యేక ప్రాముఖ్యం యిచ్చారు. దేశమంతటిలో అన్ని ప్రాంతాల్లోనూ కుటీరాలలో తయారయ్యే వస్తువులు ప్రదర్శన శాలలలో వున్నాయి.

గ్రామపారిశ్రామిక విభాగంలో 200 మంది గ్రామసేవకులు, గ్రామపరిశ్రమలకు వ్యవసాయము, పశుపోషణ, ఖద్దరు, చేనేత, ప్రాథమికవిద్య మున్నగువాటిని అభివృద్ధిచేసే పద్ధతులను ప్రదర్శించి చూపుతున్నారు.

కుటీర పరిశ్రమల విభాగం నూనా ప్రదర్శనలో వున్నది.

కాంగ్రెసు నగరుకు పశ్చిమకొసను 17 ఎకరాల్లో నిర్మించిన ఈ ప్రదర్శనశాలలో శాలలు విభాగాలు వున్నాయి. (1) బెంగాలు ప్రభుత్వ ప్రదర్శనాస్థానం మిరము, (2) గ్రామీణోద్యోగ విభాగము, (3) గ్రామ, కుటీరపరిశ్రమల విభాగము, (4) భారీపరిశ్రమల, మధ్యపరిశ్రమల విభాగము. ఈ అభిరు విభాగద్వారం వద్ద ఒక కర్షకుడు, అతని భార్యాపిలల శిలావిగ్రహం వున్నది. కాయకష్టం యెంత గౌరవప్రదమైనదో ఈ విగ్రహం సూచనను స్పష్టంచేస్తుంది.

పెన్సింగ్ గోపురంలో అతడు మాంట్ ఎవరెస్టుకు తీసుకు వెళ్ళిన పరికరాలు ప్రదర్శించబడినవి.

గాంధి మందిరంలో భూదాన యజ్ఞము, ఆచార్య భావే చిత్రము, భూదాన ఉద్యమము యెలా సాగుతున్నదో తెలిపేవి మూడు శాలలు వున్నాయి.

ప్రదర్శనశాలలలో రెండు బహు ఆకర్షణీయంగా వున్నాయి. స్థానిక ఇంజనీరింగు కంపెనీల సుందరము, వివిధ అలంకార విహితము అయిన దాక్షిణాత్య దేవాలయము మనపోలి వున్నది. మరొకటి నూనెగానుగ ప్రతికృతి. ఇక్కడ నూనెదినుసుల ప్రదర్శిస్తున్నారు.

బాంబు ప్రేలుడువల్ల ముగ్గురికి గాయాలు

కల్యాణీనీమను పైడింగులో ఒక బాంబు ప్రేలి నందు కల్ల ముగ్గురికి గాయాలు తగిలాయి. కేంద్రప్రదర్శన రైలు రేపు ఈ ప్రదేశంలో వెళ్లగా వున్నది. ఒకపనివాడు పైడింగులో పడిపోవుతుండగా బాంబు ప్రేలింది. తరువాత పోలీసులు అక్కడికి వెళ్లగా ఇంకా రెండు బాంబులు అక్కడ వున్నాయి. రెండవ ప్రపంచ సంగ్రామ సమయమున అక్కడి జేరాలు వేసుకున్న సైనికులు వాటిని వదలిపెట్టారని అనుకుంటున్నారు.

నెహ్రూ కార్యక్రమము

కాంగ్రెస్ నగర్, (కల్యాణి) జనవరి 17: కాంగ్రెస్ మహాసభాధ్యక్షుడు పండిత జవహర్ లాల్ నెహ్రూ జనవరి 19 నుండి 25 వరకు కల్యాణిలో వుంటారు.

కల్యాణిలో వారు వర్కింగ్ కమిటీ, ఎ. ఐ. సి. సి. కాంగ్రెస్ బహిరంగ సభా వేళాల్లో అధ్యక్షత వహించడం మాత్రమేగాక శిశువుల ఉత్సవము, యువజన మహాసభ ప్రదేశకాంగ్రెస్ కమిటీల అధ్యక్ష కార్యదర్శుల సభా వేళను, చేతన జన్మదినోత్సవ సభా వేళాల్లో పాల్గొంటారు.

పండిత నెహ్రూ కాంగ్రెస్ మహాసభ అధ్యక్షోపన్యాసము యొక్క ఇంగ్లీషు ప్రతి కలకత్తాలో ముద్రణలో వున్నది. హిందీ ఉర్దూ ప్రతులు ఆహ్వానసంఘంవారికి జనవరి 19 వ లభ్యమవుతాయి

కాంగ్రెస్ అధ్యక్షుడు ఢిల్లీలో ఇండో-సింహళ సంభాషణలలో నిమగ్నులై వున్నప్పటికీ గతరాత్రి మూడుగంటలదాకా కూర్చుని, ఉపన్యాసమును చెప్పి త్రాయి యారు.

అఖిలాంధ్ర ఉర్దూ మహాసభలు

బందరులో ప్రారంభం

బందరు, జనవరి 16: అఖిలాంధ్ర ఉర్దూ మహాసభలు, ఈ పాయంకాలం యిక్కడ మూలా అబ్దుల్లాఖాయ్ (ఎం. డి) అధ్యక్షతన ప్రారంభమైనవి. శ్రీ ఎస్. ఎం. జైనూర్య (ఎం. పి) గారు ప్రారంభోపన్యాసం చేశారు. ఇవి వాల్గన వార్షికమహాసభలు. రెండురోజులపాటు జరుగుతవి. అహ్వాన సంఘం కాదు, ప్రతినిధులకు స్వాగతం చెప్పారు.

శ్రీ జైనూర్యగారు తమ ప్రారంభోపన్యాసంలో యిలా అన్నారు:

"భారతదేశం యిప్పుడు ఒక పరీక్షాసమయంలో ఉన్నది. విశాల దృక్పథంతో వ్యవహరించాలి. ఆంధ్రలో లక్షలాది ముస్లింప్రజలు ఉన్నారు. వారందరికీ ఉర్దూ బోధనాభాషాభాగ్యం కల్పించాలి. సంతూరులో ఉర్దూ కాలేజీనుండి పూర్తి ప్రోత్సాహం లభించడం చాలా అవసరం. ఈ స్కూలును మూసివేయడంవల్ల ఉర్దూ ప్రాథమికపాఠశాలలు చాలా దెబ్బతిన్నవి."

భాషా అనువాదం శాఖలో, తమిళ అనువాద పెక్షను యింకా ఉంచి వుండుట ఆంధ్ర ప్రభుత్వాన్ని విమర్శించారు. చిత్తూరు జిల్లాలో రెండు లక్షల ముస్లిం తెలుగు మాట్లాడుతున్నారని, అక్కడ ఉర్దూ పెక్షను ఉండడం అవసరమని జైనూర్య అన్నారు అనువాదశాఖలో ఉర్దూ పెక్షను పెట్టవలసిందుకు విమర్శించారు ఆంధ్ర విశ్వ విద్యాలయంలో ఉర్దూపీఠం దేర్పాటు చేయాలని, ప్రాచ్యభాషల పరిశోధనకు ప్రోత్సహించాలని సూచించారు.

అఖిలాంధ్ర ఉర్దూ మజ్లిస్ కార్యదర్శి జనరల్ మహమ్మద్ గాలీ, భారతరాష్ట్రపతి కు ఉపాధ్యక్షులు రాధాకృష్ణన్, మధ్య ప్రదేశ్ గవర్నరు పట్టాభి సీతారామయ్య, డాక్టర్ హుసేన్, కేంద్ర విద్యాశాఖ రాష్ట్ర మంత్రి రాజా రెడ్డిగారలు పంపిన సందేశాలు చదివి వినిపించారు.

మహాసభ అధ్యక్షులు తమ ఉపన్యాసంలో యిలా చెప్పారు:

"ఉర్దూ విశేషజ్ఞాదరణగలభాష. భారతదేశమంతటా లక్షలాది హిందువులకు కైస్తవులకు, సిక్కులకు అధికతరులకు. ఉర్దూపమస్య, భారతజాతీయ ప్రధానసమస్యలలో ఒకటి. భారత సంస్కృతిపై ఉర్దూప్రభావం చాలాఉన్నది. దేశభాషలలో ఉర్దూకు సమాచితమైన స్థానం లభించగల అవకాశం కల్పించాలి. ఉర్దూభాష భారతభూమిలో ప్రభవించి భారతభూమిలోనే పెరిగింది. ఈ దేశంలో హిందువుల సంపాదకత్వాన నిర్వహింపబడే ఉర్దు పత్రికలు తేజ్, మిలాప్, ప్రతాప్, లేజ్, వీరభారతి వంటి వందలాది పత్రికలు నిర్వహింపబడుతున్నవి. రాజభాషగా హిందూస్థానీయే ఉండాలని భారతజాతి పితా గాంధీజీ అభిప్రాయపడ్డారు. ఉత్తర భారతానికి హిందూస్థానీయే భాష. హిందూస్థానీని, పర్షియన్, జేబజాగరి లిపులలో వ్రాయవచ్చు. ఉత్తరదిక్కు కొట్లలోదీనూట్లా నేది హిందూస్థానీయే గనుక ముస్లిమైనభాష రాజభాషగా ఉంటే బాగుంటుందని, గాంధీజీ అభిప్రాయం. ఉర్దూ సంస్కృతి హిందువులకు, ముస్లింలకు ఉమ్మడి సంస్కృతి అని శ్రీ తేజబహదూర్ ప్రసా ఒకప్పుడు అన్నారు. హిందూ ముస్లింఐక్యతకు అది ప్రత్యక్ష నిదర్శనం."

తరువాత శ్రీ ఎస్. వి. ఎల్. నరసింహం (ఎం. పి) గారు సభలో ఉపన్యసిస్తూ ఉర్దూభాషాభివృద్ధికి తమ ప్రోత్సాహమివ్వాలని అన్నారు.

సంధ్యాల విద్యార్థి సంఘం యేర్పాటు

పంగిడిగూడెం, జనవరి 16: విద్యార్థి నాయకులు శ్రీ జి. రామిరెడ్డిగారి అధ్యక్షతన తమ బుధవారం పాయంత్రము సభ పిలుపు అపోపియేషన్ వారు స్థానిక విద్యార్థుల సభా వేళను జరిగినది. దీనికి సభ్యులతో విద్యార్థి సంఘమును యేర్పాటుచేసుకొన్నారు.

శ్రీయుతులు జి. రామిరెడ్డి (అధ్యక్షులు) జి. రంగారెడ్డి (ఉపాధ్యక్షులు) యం. పాపారాయుడు (కార్యదర్శి) కే. సుబ్బయ్య (సహాయ కార్యదర్శి) కే. వి. సుబ్బయ్య, యం. కేశవరావు, జి. పాపిరెడ్డి, కే. రామసుబ్బారావు, పి. రామయ్య, పేడాడ పద్మనాభయ్యశెట్టి, ఆర్. కామసుందరరావు, యస్. యం. ఖాదర్ బాషా, కె. వీరారెడ్డి, జి. రామసుబ్బారెడ్డి వర్మ, జి. వారాయణ.

వెంటనే దాన్ని ముద్రణకై కలకత్తా పంపారు.

కాంగ్రెస్‌కు హాజరుకావలసినదిగా సమితి అధ్యక్షులకైన శ్రీమతి విజయలక్ష్మి పండిట్‌ను ఆహ్వానించారు.

ఆమె 20 వ దినమందు యిక్కడికి వస్తుంది. కాంగ్రెస్ అధ్యక్షుని నివాసంలో బసచేస్తుంది.

కాంగ్రెసు సమావేశ సమయమున జరిగే కార్యక్రమము విచారించడానికి మూడు న్యాయస్థానాలను స్థాపించారు. ఇవి ఈ 19 నుండి 25 వరకు పనిచేస్తవి. టిక్కెటు లేని ప్రయాణీకుల కేసులను కూడా యివి విచారిస్తవి. ప్రదర్శనశాల యెదుట కేటుకొంగతనం చేసిన ముగ్గురిని యిదివరకే అరెస్టు చేశారు.

ఆంధ్ర-మద్రాస్‌రాష్ట్రాల సంబంధాలు

రాజాజీ అభిభాషణ

మద్రాసు, జనవరి 18: "ఆంధ్ర, మద్రాసు రాష్ట్రాల ముఖ్య ఇనుపతెర ఏర్పరచడం నా అభిమతంగాదు అటూ, ఇటూ గ్రామాలలో ఇచ్చిపుచ్చుకోవడాలు ఉండవలసినవి తీ ప్రాంతాల ఉంటూ, ధూములు అ రాష్ట్రంలో ఉన్నా, ఇక్కడి అప్పు పుచ్చుకున్నవాడికి అప్పుబాధ నివారణ ప్రతిక్రియల లాభం పొందే అధికారం ఉంది. దానికి ఆక్షేపణ ఉండవలసినదేగాదు. ఉభయ ప్రాంతాల సమాన సమస్యలు ఉంటాయి" అని మద్రాసు ప్రభుత్వముఖ్యమంత్రి శ్రీ రాజగోపాలాచారిగారు ఇవాళ మధ్యాహ్నం మద్రాసు రెజిస్టేటివ్ కౌన్సిలులో యువజాధా (కాస్టులిక) నివారణ బిల్లు చర్చలో పాల్గొంటూ చెప్పారు. రెవెన్యూ మంత్రి ఎం. ఎ. మాణిక్య వేలు పాయకర్ గారు బిలును ప్రతిపాదించారు. డా॥ పి. వి. రెడ్డిగారు సభాధ్యక్షత వహించారు.

ఆంధ్ర రాష్ట్రంలో ధూములు ఉంటూ, ఇక్కడ ఉండి వ్యవహరాయాదాలు కాబడిగా తలమణి అయ్యే వ్యవహారాయాదాలు నిర్వహణం వ్యవహారాయాదాయ గాదు మూచిందగా ముఖ్యమంత్రి పై విధంగా సమాధాన మిచ్చారు. బిల్లును సెలెక్ట్ కమిటీకి పంపాలనే దాన్ని వి. వి. జాన్‌గారి సవరణను వధిశారు నిరాకరించారు. బిల్లును పరిచ్ఛిన్న సవరణలు నిరాకరించడ జరిగినవి. చేశారు, ఉపసంహరించుకో జరిగినవి.

గుంటూరుమండల అర్చకసంఘం

తెనాలి, జనవరి 11: ఈరోజు మధ్యాహ్నం 3 గం॥ లకు తెనాలి కన్యకాపరమేశ్వరి సమావేశ హాలులో గుంటూరుజిల్లా అర్చకమహాజనసంఘం కార్యవర్గసమావేశము విద్వాన్ శ్రీ వాగలింగం వెంకటేశ్వరశాస్త్రిగారి అధ్యక్షతన జరిగినది. ప్రధానంలో కాంగ్రెసు కార్యకర్తలను మూడిజిల్లా బోర్డు సభ్యులు యీ సంఘాలయకులలో ముఖ్యులకను శ్రీ చావలి. కాంసుందరం కుందుర్తి ఆనందరావు (అడ్వకేటు)గార్ల అకాలమరణమునకు చింతించుచూ వారికుటుంబాలకు తమ కాపుభూతిని తెలియజేసినారు.

తరువాత ఆంధ్రప్రదేశ్ కాంగ్రెసు అధ్యక్షులుగా శ్రీ తెలవాడి గోపాలరెడ్డిగారిని, ప్రధాన కార్యదర్శిగా శ్రీ కల్లూరి చంద్రమౌళిగారిని ఎన్నుకున్నందులకు వారిని అభినందించుచూ తీర్మానించారు. తదుపరి పేట అర్చక సమస్యలనుగురించి శ్రీ దివి రంగాచార్యులుగారు, విపులముగా ప్రసంగించినమీదట ఈ క్రిందివారిని మూడు పాలకవర్గముగా ఎన్నుకొన్నారు అధ్యక్షులు. విద్వాన్ శ్రీ వాగలింగం వెంకటేశ్వరశాస్త్రిగారు, ఉపాధ్యక్షులు, డా॥ గంజాం రాఘవాచార్యులు, పొన్నూరు పున్నయ్యశాస్త్రి, డా॥ మురికిపూడి రామశాస్త్రేశ్వరరావు, ప్రధాన కార్యదర్శి, కోశాధికారిగా శ్రీ కల్లేసుంట సత్యనారాయణాచార్యులు, సహాయ కార్యదర్శులు, తిమిరికి రామాచార్యులు, కొరంచెడు విశ్వనాథం, పెదేటి లక్ష్మణశర్మగార్లుమరి ఇరువదిమంది కార్యవర్గ సభ్యులుగా ఎన్నుకొన్నారు. తరువాత ప్రధాన కార్యదర్శి శ్రీ కె. సత్యనారాయణాచార్యులు గారు ప్రసంగిస్తూ జిల్లాలోని దేవాలయాలకు సంబంధించిన అర్చకులందరూ తమ రాజీ పిటిషనులను ఈనెల 25 తేదీలోగా, తమకు పంపివలెనని బందరు కమిషనరుగారికి వకీలుమూలా అందజేయబడునని హామీ నొసంగుచూ సభికులకు అభినందనము లర్పించుచూ సభా వేళను ముగించారు.

రాజమండ్రి, జనవరి 15: సంక్రాంతి పండుగనాడు రాజమండ్రి డివ్యూటీ ప్రొహిబిషన్ ఆఫీసరు శ్రీ జి. సత్యనారాయణమూర్తి, సబ్ ఇన్‌స్పెక్టర్లు శ్రీ శ్యామసుందరరావు, వెంకటరావు గార్ల సహాయముతో, అశ్వారావుపురం, తుమ్మలాపల్లి, ప్రాడీ పేటలలో కొన్ని యిండ్లపై హఠాత్తుగా దాడి చేసి, డబ్బాలలో నిలవ చేయబడి అమ్మబడే దొంగ సారా 47 గాలన్ల పరుకును పట్టుకున్నారు. ఈ సందర్భములో ఆ దొంగ సారా అమ్మకందారుని 6 సురను అరెస్టు చేసి, కాంట్రీటు దాఖలు చేశారు. (స్వ. వి.)

మద్రాసు, స్మాల్ కాజెస్ కోర్టు

S. C. S. No. 8516/1953.

వాది: పి. వి. అప్పుగం చెట్టియార్ (ప్రతివాది: పోలయ్య

వాది దగ్గర 381లు, అప్పులు రాబట్టుకొనదానికు చేసిన సైదవా 111 వ అర్జీగారి ఎదుట 23-1-54 ఉ॥ 11 గంటకు అమ్మదు తీర్మానానికి వాయిదా వేయబడినది.

మద్రాసు, 14-1-54. } ఎం. వి. లక్ష్మీనరసింహం, వాది అడ్వకేటు.

భారత కాశ్మీరు వప్పందం అమలు

ఫిబ్రవరి 8న కాశ్మీర్ రాజ్యాంగ పరిషత్తు సమావేశం

జమ్మూ, జనవరి 17: ఢిల్లీ వప్పందాన్ని అమలు చేయడానికి అర్కయిన నిర్ణయించే నిమిత్తం కాశ్మీరు రాజ్యాంగ పరిషత్తు ఫిబ్రవరి 8న సమావేశమవుతుంది.

"ఈ నెల కాశ్మీర్ కాంగ్రెసు కమిటీ సభ్యులు దిల్లీ వెళ్లి ప్రధానమంత్రి బక్షీ గులామ్ మహమ్మద్ పి. టి. ఐ. వారితో ఈ విధంగా చెప్పారు- కాశ్మీర్ రాజ్యాంగ పరిషత్తు ఉపసంఘం వల్లరితో కూడినది, తమ సూచనలను దాదాపు నిర్వచించింది. ఈ సూచనలను ప్రాంతవారీ నిర్ణాంశాల కమిటీ సభ్యులతోను ప్రాథమిక హక్కుల, పారస్పర్య సలహా సంఘసభ్యులతోను కూడిన సంయుక్త సమావేశం పరిశీలిస్తుంది. తరువాతి రాజ్యాంగ పరిషత్తు ఫిబ్రవరి 8వ సమావేశమై ఢిల్లీ వప్పందాన్ని పూర్తిగా అమలు చేసేందుకు చర్యలు తీసుకుంటుంది."

ఫిర్కా అభివృద్ధి ప్రణాళిక

కర్నూలు, జనవరి 18: రాష్ట్ర ప్రభుత్వ ప్లానింగ్ శాఖా మంత్రి శ్రీ డి. సంజీవయ్యగారు, నిన్న పాయంత్రం ఇక్కడికి 16 మైళ్ళలో ఉన్న బొల్లవరం గ్రామంవెళ్ళి, గ్రామాభివృద్ధి కార్యక్రమంలో స్వయంగా పాల్గొని పని చేశారు.

వారంరోజుల్లో కొన్ని గ్రామాలు సందర్శించి, ఆ గ్రామాల అభివృద్ధి కృషిలో స్వయంగా మంత్రులు పాలుగొనే ఉద్యమం, సంజీవయ్య, తిమ్మారెడ్డి గారలు లోగడ ప్రారంభించిన పంగిటి పాలెం లో విదితమే.

మంత్రిగారి కార్యక్రమంలో నిన్న బొల్లవరం గ్రామము, కర్నూలుజిల్లా కాంగ్రెసు ఉపాధ్యక్షులు శ్రీ సుబ్బారెడ్డిగారి అధ్యక్షతన సభ జరుపబడింది. అధ్యక్షుడు సుబ్బారెడ్డిగారు ఫిర్కా అభివృద్ధి కార్యక్రమం గురించి విశదపరచారు. ప్రతి పెలాఖరులోను, గ్రామాభివృద్ధి కార్యక్రమానికి వివరాలు గమనించాలని, గ్రామస్థులకు ఉద్బోధించారు.

గ్రామపంచాయతీ కార్యదర్శి (కర్నూలు) శ్రీ యం. సత్యనారాయణగారుగూడా సభలో ప్రసంగించారు. మంత్రి సంజీవయ్యగారు శ్రమదానం మేలులో నిర్మాణ కార్యక్రమంలో కృషిన పొందిన 48 గురు యువకులకు, ప్రథమచికిత్స, కొట్టు, పరిజ్ఞాపత్రాలను యిచ్చారు.

ఫిర్కా డెవలప్‌మెంటు ప్రణాళిక క్రింద మొట్టమొదటగా రీజర్వైన బొల్లవరం గ్రామ పంచాయతీ, వారు చేస్తున్న కృషికి మంత్రిగారు అభినందించారు. గ్రామాభివృద్ధి కార్యక్రమంలో గ్రామస్థులంతా పాలొని, తమ కాయకష్టాన్ని నిరాశంగా యివ్వాలని ఉద్బోధించారు.

గ్రామ మందిరము, రేడియో వగైరాకావాలని, పోస్టుఆఫీసు గాని, పంచాయితీ బోర్డుగాని ఏర్పాటు చేయిస్తు గ్రామంలో బావి బాగు చేయించాలని యీ బావికయ్యే ఖర్చులో సగం గ్రామస్థులు యిస్తారని శ్రీ వి. రామచంద్రారెడ్డిగారు మంత్రిగారికి సమర్పించిన విజ్ఞాపన పత్రంలో కోరారు. మిడుతూరు ఫిర్కాలో జాతీయ విశాల విస్తరణ స్కీమును అమలు పర్చాలని, శ్రీ వి. వెంకటపతిగారు సమర్పించిన విజ్ఞాపన పత్రంలో కోరారు.

పెద్దసపాడు గ్రామంలో చోరీ

కాదేపల్లి, జనవరి 16: పెద్దసపాడు గ్రామమందు ఇటీవల జరిగిన దొంగతనం సందర్భంలో ప్రొద్దుటూరు సర్కిల్ ఇన్‌స్పెక్టరు (ఇన్‌చార్జి) వి. పి. రామయ్యగారు, యర్రగుంట్ల సబ్ యిన్‌స్పెక్టరు టి. సుబ్బయ్య, కాదేపల్లి సర్కిల్ యిన్‌స్పెక్టరు యం. తిరుపాల్ నాయుడు, కాదేపల్లి సబ్ ఇన్‌స్పెక్టరు సంజీవరాయుడు స్పెషల్ డ్యూటీ సబ్ యిన్‌స్పెక్టరు ప్రకాశం గారలు కలసి, ఈ నెల 13-వ తేదీన ఇద్దరిని అరెస్టు చేశారు. ఒక వక్తకుని ఇల్లు పోడాచేయగా బంగారు వస్తువులు కొన్ని దొరికినట. (స్వ. వి.)

దక్షిణ రైల్వే

పెండరు నోటీసు

1955 మార్చి 31-వ తేదీలో అంతమగు కాలమునకు దిగువ వివరించిన పోములలో "లేబరుకు, హామాలికి వస్తువు చేయుటకు" "సీల్డ్ వర్కు కంట్రాక్టుకు" సీలు చేసిన కవర్లలో "పర్సెంటేజ షెడ్యూల్" పెండర్లు 1954 ఫిబ్రవరి 12-వ తేదీ శుక్రవారం మధ్యాహ్నం 12 గంటలకు మించకుండ తీసుకు చేయబడును రీజనల్ ఇ

రా

ఆసియాకు క్యూరి 20 తేదీ కులుగాదు:అ కాడ

కటం: 7 తెలుగు
రాము (బి) బలె, 7-30
ము బలె, 8 ఆంగ్లము వా॥
ము॥ 12-30 మధ్యమిక పాఠశాలా
విద్యార్థులకు, 1 మద్రాసు (బి) బలె
1-30 మద్రాసు (ఎ) బలె, 1-40 హిం
దీలో వా॥ 1-50 తెలుగు వా॥ 2
మద్రాస్ (బి) బలె, 2-15 ఉన్నత పా
ఠశాలా విద్యార్థులకు, 4 ప్రాథమిక
పాఠశాలా విద్యార్థులు.

వా॥ 5-30 అన్న పరపు రామప్పాయి:
బయోలిన్, 6 సంగీతకృతులు, 6-15 హిం
క్ప్రకటనలు, వాతావరణం, 6-30 కా
యల్. పైగల్ : ఘజల్ (రి) 6-30
గ్రామస్థుల కార్యక్రమం, 7 తెలుగు వా
॥ 7-15 గ్రామస్థుల కార్యక్రమం,
పాంచాలి (శ్రీబాధుడు) ప్రబంధపఠ
నం, 7 30 గానసుధ (రి), 7-15 మధ్య
తరగతి పరిశ్రమలు (ప్రసంగం) 8
అంతా మనమంచికే (నాటిక) రచన:
పాలనుమ్మి పద్మరాజు, 8-30 జాతీయ
కార్యక్రమం, విద్యా విధానం భవి
ష్యత్తు (ఆంగ్లం) 8-50 అన్న పరపు
రామప్పాయి బయోలిన్ 9 ఆంగ్లము
వా॥ 9-15 భజన (రి).

మ్రాసు (ఎ)

ఉ॥ 6-55 హ్యాగ్రతం 7 బాద్య
మమ్మేళనం 7-15 తమిళ ము వా॥
7-30 పి. వి. రామప్పాయి వీణ 8
ఆంగ్లము వా॥.

మ॥ 12-30 మధ్యమిక పాఠశాలా
విద్యార్థులకు (తమిళం) 1 మహా భా
రుండి (తమిళం) 1-30 గీతమంజరి
(రి) 1 40 హిందీలో వా॥ 1-50 గాన
మంజరి (రి) 2 తమిళము వా॥ 2-10
మద్రాసు (బి) బలె 2-15 ఉన్నత
పాఠశాలా విద్యార్థులకు (తమిళం) 4
ప్రాథమిక పాఠశాలా విద్యార్థులకు
(తమిళం) 4-30 హ్యాత్రిక సంగీ
తము (రి).

సా॥ 5-30 టి. ఎ మోతీబాబ్
5-45 షామహమ్మద్ ఖయాల్ 6
అంగము వా॥ 6-15 ఎ. లక్ష్మి 7
చిత్తూరు సుబ్రహ్మణ్యంపిళ్లై 7-15తమి
ళము వా॥ 7-30 జంత్రిపమ్మేళనము
7 45 మెయిపాడిల్ అరవువైలె (తమిళ
ప్రసంగం) 8 కె. వి. జానకి యం
ప్పామి (రి) 8-30 జాతీయ కార్య
క్రమం విద్యావిధానం భవిష్యత్తు
(ఆంగ్లప్రసంగం) ఆచార్య కె. వి
కృపాలనీ 8-50 మద్రాసు (బి) బలె
9 ఆంగ్లము వా॥ 9-15
వి విశ్వల్ రామ్ పాణు పు
9.45 మద్రాసు (బి) బలె.

మద్రాసు (బి)

ఉ॥ 6-55 మద్రాసు (ఎ) బలె, 7
తెలుగు వా॥ 7-15 ఎమ్. యస్. సుబ్బు
లక్ష్మి (రి) 7-30 మద్రాసు (ఎ)బలె
మ॥ 12 కార్మికుల కార్యక్రమం
12.30 మధ్యమిక పాఠశాలా విద్యార్థు
లకు 1 గీతమాలిక (రి) 1-30 ఆంగ్ల
ము వా॥ 1-40 గీతమంజరి (రి) 1-50
తెలుగు వార్తలు, 2 గోటువాద్యం
నిలయవిద్వాంసుడు 2-15 ఉన్నతి
పాఠశాలా విద్యార్థులకు 4 ప్రాథమిక
పాఠశాలా విద్యార్థులకు 4-30 మద్రా
సు (ఎ) బలె.

వా॥ 5-30 మద్రాసు (ఎ) బలె
6-15 యారోడే విశ్వబాధియ్యర్ :
బయోలిన్ (రి) 6-30 గ్రామస్థుల
కార్యక్రమం 7 తెలుగు వా॥ 7-15
గ్రామస్థుల కార్యక్రమం పాంచాలి
(శ్రీబాధుడు) ప్రబంధ పఠనము 7-30
మద్రాసు (ఎ) బలె 7-45 మూవరసై
జము (ప్రసంగం) జి. రామకృష్ణ
8 అంతా మన మంచికే (నాటిక)
పాలనుమ్మి పద్మరాజు రచన 8-30
ఎస్ బలితి (గాత్రం) 9 మద్రాసు
(ఎ) బలె, 9-45 గానవలరి (రి)

హైదరాబాదు

ఉ॥ 6-55 సుప్రభాత్ (రి) 7
తెలుగు వా॥ 7-15 మూలతి పద్మ
నాభరావు శ్రీయువంగీతం 7-45
కైసిల్ అబీరక్ ఘజల్ 8 ఆంగ్లము
వార్తలు 8-15 హిందీలో వా॥ 8-30
శకుంతలా పంచర్కి ఖయాల్ ఠుమ్రీ
కైసిల్ అబీరక్ ఘజల్ గీత్

మ॥ 12-30 దాదా తుమ్రీ (రి)
12 50 మరాఠీలో వా॥ 1 గీత్ (రి)
1 10 ప్రబోధ గీతావళి (రి) 1-20
బయోలిన్ 1-30 రామధ్వని (రి) 1-40
వీణ (రి) 1-50 తెలుగు వా॥.

సా॥ 5-30 జ్ఞానానాయుడు శాస్త్రీ
య సంగీతం (రి) 6-20 హిందీ సి
నిమా పాటల కార్యక్రమం 6-30 వాద్య
సంగీతం (రి) 6-40 జాతీయ ప్రకటనలు
6-45 గ్రామసీమ గీతావళి కవితాంజలి
రచనలు 7 తెలుగు వా॥ 7-15 గ్రామ
సీమ లేపాక్షి (నాటిక) రచన వింజ
మూరి శివరామారావు 7-45 కన్నడ
ము వా॥ 8 ప్రజలకు విజ్ఞప్తి హైద
రాబాదు అభివృద్ధిశాఖామంత్రి డాక్టర్
యం చెన్నారెడ్డి 8-15 కైసిల్
అలీ షేక్ ఘజల్ 8-30
విద్యావిధాన భవిష్యత్తు, ఆంగ్ల
ప్రసంగం (ఆచార్యకృపలాని 8-50
శకుంతలా పంచర్కి (ఖయాల్)
9 ఆంగ్లము వార్తలు 9 15 ఉర్దూలో
వార్తలు 9-30 మూలతి పద్మనాభరావు
శ్రీయువంగీతము.

కావలెను

పూ 5 మరియు తిల్క్ వస్త్ర
ములు, కాల్వలకు రద్దీ బుర్
కయులకు ఏజెంటు కావలెను అన
కూలమైన వరతులు. Bharat Knit-
ing Works, Ludhiana (Pb.)

క్రీడారంగం

గుడివాడ బాడ్మింటన్లో తిరుచ్చి జట్టు గెలుపు

డబుల్స్‌లో పిచ్చయ్య పార్టీ గెలుపు

గుడివాడ, జనవరి 18: గుడివాడ క్లబ్బు ఆధ్వర్యాన ఇక్కడి జరపబడ్డ ఆలిండియా బాడ్మింటన్ పోటీలు నిన్న ముగిసినవి. సింగిల్స్ బాడ్మింటన్ లో గోకెర్ రావ్ (తిరుచిరాపల్లి) మంచి పచ్చిన ఎక్సెల్సియర్ జట్టు వరంగల్ పిచ్చయ్యజట్టును ఓడించింది (29-13, 18-29, 29-14, 29-29) డబుల్స్‌లో పిచ్చయ్య, కరీం లుమూర్తివోల్ (గోకెర్ రావ్) లను ఓడించారు (29-25, 29-16)

ఎక్సెల్సియర్ ఫెల్స్ జట్టులో మూర్తి, సుబ్బయ్య పటోల్, రాజగోపాల్, పి రామప్పామి చెట్టియార్ లు ఆడారు. పిచ్చయ్య జట్టులో కరీం, భీమ, పిచ్చయ్య, రంగాచారి, రామారావు ఆడారు ఎక్సెల్సియర్స్ లో మూర్తి, సుబ్బయ్య బాగ్ లైన్‌లో అతి పాటుపడ్డంతో అడగా, రాజగోపాల్ సెంటర్ లో వారికి చక్కటి తోడ్పాటు ఇచ్చారు.

పిచ్చయ్య జట్టులో సెంటర్ లో పిచ్చయ్య ఒక్కడే చాలా వరకు ఆట పడుపుకుని వచ్చాడు. ఫ్రంట్ లో ఉన్న కరీం కచ్చితంగా కావలసిన చోట బంతిని కొట్టటంలో మంచి నైపుణ్యం చూపించాడు.

డబుల్స్‌లో పిచ్చయ్య, కరీంలు ఒక్క పారీకూడా కింది చేయికాకుండా వెనక్కునిపచ్చారు ఓడిన జట్టులో బహుశ మంచి ఆటను ప్రదర్శించాడు.

డబుల్స్ సెమిఫైనల్సు పిచ్చయ్య, కరీంలు సుబ్బయ్య, వీరాస్వామి చెట్టియార్ లను (29-22, 29-28) మూర్తి, బహుశ్రీలు రాజగోపాల్, అహమ్మద్ హుసేనులను (29-26, 28-29, 29-28) ఓడించారు.

గుడివాడక్లబ్బు అధ్యక్షుడు కె రామయ్యగారి అధ్యక్షతన జరిగిన సభలో రెవిన్యూ డివిజనల్ అధికారి సి. హెచ్. రామలింగేశ్వరరావు గారు బహుమతులను పంచిపెట్టారు. ఖరగ్పూర్ ఆటగాడు పి. ఎస్. ప్రకాశరావు, డి భాస్కరాచారి, పిచ్చయ్య గార్లకు ప్రత్యేక బహుమతులు, ఆటలో చక్కటి పడవడి చూపినందుకు విశాఖపురం బాడ్మింటన్ క్లబ్బుకు ప్రత్యేకబహుమతి ఇవ్వబడినవి. టూర్నమెంటు కార్యదర్శి టి. వి. పురుషోత్తమరావుగారు నివేదిక చదివారు.

ఆంధ్రా బాడ్మింటన్ సంఘ కార్యవర్గం ఎన్నిక

ఆంధ్రాస్టేట్ బాల్ బాడ్మింటన్ ఎసోసియేషన్ నిన్న ఇక్కడ డా॥ చంద్రమౌళి పర్యవేక్షణాయ గారి అధ్యక్షతన సమావేశమై కొత్తకార్యవర్గాన్ని ఎన్నుకున్నది.

అధ్యక్షుడు శ్రీ పుయ్యూరు సుమారరాజా, కార్యదర్శి-జోస్యుల సీతాపతిశాస్త్రిగారు; సహాయకార్యదర్శి - ప్రసంగి జానకిశ్వరరావుగారు.

శ్రీయుతులు పండూరి వరసింహరావు, గంగయ్య, భాసయ్య, కె జానకీనారాయణమూర్తి ప్రభృతులు 20 మందితో కార్యవర్గం ఎన్నిక అయింది.

ఫిబ్రవరి 19 నుంచీ ఆంధ్ర రాష్ట్ర ఒలింపిక్స్

విజయవాడ, జనవరి 17: కొత్తగా ఏర్పడ్డ ఆంధ్రరాష్ట్ర ఎమెచూర్ ఎథెలిటిక్ ఎసోసియేషన్ కార్యవర్గం మొన్న హాయంత్రం ఇక్కడ సమావేశమై ఫిబ్రవరి 19, 20, 21 తేదీలలో ఆంధ్రరాష్ట్ర అటల పోటీలను జరపటానికి తీర్మానించింది. సమావేశం ఎస్. ఎస్ యూరిగారి ఇంటిలో పంపటి పురుషోత్తంగారి అధ్యక్షతన జరిగింది.

అందులో ఈ కింది తీర్మానాలు ఆమోదింపబడినవి. (1) వి. సూర్యనారాయణ మూర్తిగారు కార్యదర్శిగా ఉండటానికి ఆంధ్రా ఫిలికల్ ట్రేయినింగ్ కాలేజి అసోసియేషనూ కై. వి. రాఘవరావుగారు అధ్యక్షతన బాధ్యతని నిర్వహించాలి (2) ఈ సంస్థను గుర్తించి, ఈ సంస్థ ఆధ్వర్యాన హైస్కూళ్ళకు జరిగే పోటీలను కూడ గుర్తించి వలసిందిగా ఆంధ్ర విద్యాశాఖ డైరెక్టరును కోరాలి. (3) స్త్రీల పురుషుల, హైస్కూలు బాలుర ప్రథమరాష్ట్ర పోటీలను ఫిబ్రవరి 19, 20, 21 తేదీలలో విజయవాడలో జరపాలి (4) ఎసోసియేషన్ తాలూకు డబ్బును ఆంధ్ర బ్యాంకు గవర్నరుపేట బ్రాంచిలో ఉంచాలి. కోశాధికారిగారి పేరిట లావాదేవీలు జరపబడతవి సంస్థకు ఒక చిహ్నాన్ని పంపటి పురుషోత్తంగారు సూచించారు.

సంస్థ అధ్యక్షుడిను స్వీకరించినందుకు విద్యామంత్రి పట్టాభి రామారావుగారికి కృతజ్ఞతా పెల్లడించబడినది సంస్థకు బహుమతుల్ని జేర్చిందటానికి 19 మంది సభ్యులతో ప్రాథమిక అర్గనైజింగ్ కమిటీ ఒకటి ఏర్పాటు చేయబడ్డది.

(స్వ. వి.)

చివరిటెస్టుకు ఇండియా జట్టు

మద్రాసు, జనవరి 17. ఇంగ్లండ్ తో జరిగే ఐదవ టెస్టు మ్యాచ్ లో జరిగే ఇండియా జట్టుకు దత్తూఫడ్కర్ కెప్టెన్‌గా ఉంటాడు. క్రికెట్ బోర్డు

పశ్చిమ గోదావరి బంజరు రైతుల సభ

పట్టా లిప్పించాలని ప్రభుత్వానికి విన్నపం

పాలకొల్లు, జనవరి 15: నరసాపురం, భీమవరం, తణుకు తాలూకాలలో బంజరు భూములను సాగు చేస్తున్న రైతుల సమావేశం క్రితంవారం పాలకొల్లు మున్సిపల్ హైస్కూలు భవనంలో రాష్ట్ర ప్రజా సోషలిస్టుపార్టీ కార్యవర్గసభ్యులు శ్రీ గొల్లరాజు శ్రీరాము రాజు గారి అధ్యక్షతన జరిగింది. నరసాపురం తాలూకాలో బంజరు రైతుల పంపు కార్యదర్శి శ్రీ వి. దానియేల్ నివేదిక సమర్పించారు ఈరంకి వారాయణమూర్తిగారు (ప్రారంభోపన్యాసం చేస్తు, బంజరు భూములను సాగు చేసుకొంటున్న రైతులకు ఇబ్బందులను ప్రభుత్వం పరిష్కరించకపోతే సత్యాగ్రహమే శరణ్యమవుతుందని అన్నారు.

అధ్యక్షులు శ్రీ రామరాజు గారు బంజరు భూముల రైతుల సమస్యలను పంటపై ప్రభుత్వం పరిష్కరించాలని, లేకపోతే క్షేత్రపరిస్థితులు ఏర్పడగలవని హెచ్చరించారు.

సమావేశంలో పశ్చిమగోదావరి ప్రజా సోషలిస్టుపార్టీ కార్యదర్శి శ్రీ పీవీ రామారావుగారు, పెనుమర్తి సుబ్బరాజుగారు ప్రసంగించారు.

సూతన పంపరమునకు పడిదినపు దానియేలు కార్యదర్శిగా కార్యవర్గాన్ని ఎన్నుకొన్నారు.

బంజరు భూములను సాగు చేసిన పేద రైతుల స్థితిగతులు పరిశీలించితమంగరం రైతులకు పెనాల్టీలు తగులకుండా జిల్లా కలెక్టరును అడిగించవలసిందని, బంజరు భూములను సాగు చేసుకొంటున్న రైతులకు పట్టాలిప్పించాలని ప్రభుత్వాన్ని కోరుతూ తీర్మానించారు

పెలక్షన్ కమిటీ కెడిక్కడ సమావేశమై ఈ నిర్ణయం చేసింది.

మెరిజట్టు - డి. జి ఫడ్కర్ (కాప్టెన్), ముష్తాక్ అలీ, ఉమ్రిగర్, సులాం అహమ్మద్, రామ్ చంద్, రాయ్, గుప్తే, కెన్నీ, పి జి జోషీ, పి పంజాబీ, ఎం. సూర్యనారాయణ్, పన్నాండోబాడు అనిల్ లక్కర్; రిజర్వులు - మంజ్రేకర్, పాటంకర్, నిర్మాన్ సింగ్, ఛందారీ, ధనవాడే, పి వి. గాడ్కరీ

మద్రాసు రాష్ట్ర ఒలింపిక్ పోటీలు జనవరి 30 వ తేదీ మధ్యాహ్నం 2.30 కు సైదాపేట బై. ఎం సి. ఎ. కాలేజీలో మొదలవుతవి.

పాకిస్థాన్ ఒలింపిక్ సంఘం వచ్చే మే లో జరపబోయే పోటీలలో ఒలింపిక్ చిహ్నాన్నుయిన ఒలింపిక్ రింగులను, పదాలను వాడదలచినందుకు అంతర్జాతీయ ఒలింపిక్ కమిటీ తెలియజేసింది.

ప్రపంచ ఫ్రీస్టయిల్ కుస్తీలో ఇండియా పోటీ

టోక్యో, జనవరి 15 : 1954 మే నెలలో టోక్యోలో జరగబోయే ప్రపంచ ఫ్రీస్టయిల్ కుస్తీపోటీలకు ఇండియా 8 మంది ప్రతినిధులను పంపబోతున్నదని తెలుస్తున్నది. 80 దేశాల నుంచి 200 మంది ఇందులో పాల్గొంటారని తెలుస్తున్నది.

కాంగ్రెస్ మహాసభ సందర్భంలో పోటీలు

కాంగ్రెస్ నగర్ (కల్యాణి), జనవరి 17 : కల్యాణి కాంగ్రెస్ మహాసభ సందర్భంలో ఇక్కడి అటల పోటీలు కూడా ఏర్పాటయినవి. ఈ వేళ మరథాన్ (26 మైళ్ళ 385 గజాలు) పరుగు పోటీలో కలకత్తావాసి కె. కె బందీ గెలుపొందాడు.

దేశీయ ఆటలకు ప్రోత్సాహ అవసరం

బొంబాయి, జనవరి 17: భారతీయ యువజనం విదేశీయ ఆటల్లో నైపుణ్యాన్ని సాధించటానికి ముందు దేశీయ క్రీడల్లో కూడా పాటవర్యం సంపాదించాలని బొంబాయి ముఖ్యమంత్రి మొరార్జీ దేశాయ్ నేడిక్కడ 19 వ జాతీయ క్రీడోత్సవంలో విజ్ఞప్తి చేశారు ఈ క్రీడోత్సవం బొంబాయి శారీరక శిక్షణ పరిషత్ ఆధ్వర్యాన జరిగినది. విదేశీ ఆటలకు అవసరమయిన ఖరీదుగల పరికరాలను కొన గలిగినట్లు ఆ ఆటలు సాగుతూనే ఉండగలవని ఆయన అన్నారు

గోల్డుకప్ ఫుట్‌బాల్ టోర్నమెంటు

రాజమండ్రి, జనవరి 16 : నిన్న సాయంత్రము యిక్కడ పాటి త్రిరాములు క్లబ్బువారి ఆధ్వర్యమున జరుగుచున్న గోల్డుకప్ ఫుట్‌బాల్ టోర్నమెంటులో సికింద్రాబాదు బ్లూస్ - పూనా గ్లెనియర్స్ కబ్బు జట్టువారిని 8-1 గోలులతో ఓడించారు. సికిందరాబాదు జట్టులో కరీం అతి అయినచాల ప్రశంసనీయంగా ఆడి రెండు గోలులను చేశాడు. ఆట చాలా జవాకర్షణీయంగా వున్నది. పూనా జట్టు ప్రేక్షకులు తలచినంత బాగా ఆడలేకపోయినది.

నేటి సాయంత్రము జరిగిన పోటీలో సికింద్రాబాదు బ్లూస్ జట్టువారూ - బ్రిటిష్ స్టీడియం జట్టువారూ చెరి రెండు గోలులూ చేసి సమానులయినారు మొదటి పగ కాలములో పెనాల్టి ఆటగాండ్రలో ఒకరు దెబ్బతిని తిరిగి గా పడటంతో పెనాల్టీయముగా ఆడి బ్రిటిష్ జట్టువారు చాల ప్రజాగ్రహంపాలు కాకుండా స్వయ

హైద్రాబాదు సహా విశాలాంధ్ర ఏర్పడేవరకూ కర్నూలే రాజధాని

నంద్యాల బహిరంగసభ తీర్మానం శ్రీ బాగ్

ఒడంబడిక షరతులు అమలు జరపాలని విజ్ఞప్తి

(స్వకీయ విలేఖరి)

నంద్యాల, జనవరి 16: శ్రీబాగ్ ఒడంబడిక సమసరించి, ఆంధ్ర రాజధాని కర్నూలులో శాశ్వతంగా ఉండాలి అయితే హైద్రాబాదు సహా విశాలాంధ్ర యేర్పడితే రాజధాని హైద్రాబాదులో పెట్టుకొనుటకు రాయలసీమ శాసనసభ్యులు అభ్యంతరం లేదు" అని మొన్న పోయవారం హుయిత్రం యిక్కడ పబ్లిక్ అసోసియేషన్ ఆవరణలో జరిగిన బహిరంగసభలో తీర్మానించారు.

రాజధాని సమస్యపై ఆంధ్రప్రభుత్వం తాత్కాలిక ప్రయోజనాలనాశించి పరస్పర విరుద్ధమైన ప్రకటనలు చేస్తున్నందుకు సభవారు ఖండించారు.

రాయలసీమ రక్షణను గురించి ఒక నిర్దిష్ట కార్యక్రమం తయారు చేయుటకు త్వరలో అఖిల ప్రజాప్రాముఖ్యతగల సమావేశం ఏర్పాటు చేయుటకు నిర్ణయించి అందుకు వలయు ఏర్పాటులు చేసేందుకు ఒక సంఘాన్ని యేర్పాటు చేశారు.

శ్రీబాగ్ ఒడంబడికను తృణీకరించి కర్నూలునందు సెలకోల్పబడిన ఆంధ్ర రాజధానిని మార్చుటకు మధ్యాంధ్రజిల్లాలకు చెందిన కొందరు రాజకీయప్రముఖులు, శాసనసభ్యులు చేస్తున్న ప్రయత్నాలను తీవ్రముగా ఖండిస్తూ పలువురు పురప్రముఖులు పాల్గొన్నారు. పార్లమెంటు సభ్యులు శ్రీ రాయపరెడ్డి వేణుగిరిరావుగారు సభకు అధ్యక్షతవహించారు పౌరక పట్టణ కాంగ్రెసు సంఘమువారి యాజమాన్యమున యీ సభ యేర్పాటు చేయబడింది.

అధ్యక్షులు శ్రీ రాయపరెడ్డి వేణుగిరి రావు గారు పురప్రముఖులు ఆంధ్ర రాజధానిసమస్య ఎడతెగని సమస్యగా తయారై ప్రాంతీయ వైమనస్యములను రెచ్చగొట్టి బాల్యావస్థయం దున్న ఆంధ్రరాష్ట్రానికి ముప్పు వాటిల్ల చేయునని అనుమానము కల్గుచున్నదని హెచ్చరించారు. శ్రీబాగు ఒడంబడికతో రాయలసీమవాసులకు కల్గిన పుత్రోత్సాహము రాజధాని రగడతో ఉద్రిక్త ఉన్మాదస్థితికి మారిపోయినది. రాయలసీమ వాసులయందు ప్రజలిక అనుమానములు నిర్మూలింపబడనిచో, రాష్ట్రమందు శాంతి, అభ్యుదయములు పెంపొందజాలవు. రాయలసీమ వాసులకు దైవబలము వున్నది. ఎన్నిప్రయత్నములు, ఎన్నితంత్రములు జరగినను రాజధాని కర్నూలునుండి మారదు. అయితే రాయలసీమ జిల్లాలు పూర్తి గ్రామీణముగా అభివృద్ధికావనిచో ఆర్థిక పరిస్థితి కాసుపడజాలదు. పిట్టేశ్వరం ప్రాజెక్టు నిర్మాణమువలన రాయలసీమయందు పరిశ్రమలు అభివృద్ధిచేసుకొనుటకు కావలసినంత విద్యుచ్ఛక్తి ఉత్పత్తి అవుతుంది. వందికొండ ప్రాజెక్టు ద్వారా కావలసినంత విద్యుచ్ఛక్తి వుండదు. కాబట్టి పిట్టేశ్వరం ప్రాజెక్టు నిర్మాణమునకు రాయలసీమవాసు లందరును నిరంతరం ఆందోళన చేయాలి" అని వేణుగిరిరావు గారు ఉద్బోధించారు.

అనంతరము కర్నూలు జిల్లా కాంగ్రెసు అధ్యక్షులను శ్రీ పెండెకంటి వెంకటసుబ్బయ్యగారు సమస్యనిస్తూ యిలాఅన్నారు: "సర్కారాంధ్రులు శ్రీబాగు ఒడంబడికను తృణీకరించినచో రాయలసీమ వాసులు దానిని అన్నివిధాలా ప్రతిఘటించితీరుతారు. శ్రీ బాగు ఒడంబడికను చట్టరీత్యా ప్రభుత్వమువారు అమలు జేయుటకు అంగీకరించిన చేతప్ప, ప్రస్తుతి పరిస్థితులదృష్ట్యా ఆంధ్ర మంత్రివర్గమునవిశ్వసించజాలరు. ఉన్నతాధికార సంఘమువారు రాయలసీమవాసుల అవసరములు, అభిప్రాయముల గూర్చి విజ్ఞప్తి జేయవలసియున్నది" విశాలాంధ్ర యేర్పడువరకును కర్నూలు నందు రాజధానిని స్థిరపర్చుటకు శాసనసభ్యులు అంగీకరించనిచో, రాయలసీమ జిల్లాలు ప్రత్యేకముగా "సి" తరగతి రాష్ట్రంగా పరిపాలింపబడుట వుచితము లేకున్న తెలంగాణా జిల్లాలలో జేర్చి హైద్రాబాదు పీఠము లోయుండుటకు రాయలసీమకు అభ్యంతరము ఉండదని ఈ విధంగా వున్న కాంగ్రెస సంఘమువారికి విన్నవింపవలసినది"ని హెచ్చరించారు.

"నుబసీమ" పత్రికా సంపాదకులు శ్రీనివర్తి వెంకట సుబ్బయ్యగారును పట్టణకాంగ్రెసు సంఘాధ్యక్షులు శ్రీ కొదాడబాద వరసింగరావుగారును రాయలసీమ ప్రాజెక్టుల పరిశీలనిర్మాణమునగూర్చి, శ్రీ జి. వెంకటరెడ్డిగారు పాకిస్థానకు అమెరికా సైనికసహాయం గురించి ఉపన్యసించారు కర్నూలు రాజధానిమార్పును అన్నివిధముల ప్రతిఘటించాలని శ్రీ బాపరి పట్కూరిన్నగారు రాయలసీమవారికి విజ్ఞప్తి చేశారు.

అనంతరము యీ దిగువతీర్మానము సభవారిచే యేకగ్రీవముగా ఆమోదింపబడినవి.

"పవిత్రమైన శ్రీబాగు ఒడంబడిక సమసరించి ఆంధ్ర రాజధాని కర్నూలులో శాశ్వతముండవలయునని యీసభవారు తీర్మానించుచున్నారు హైద్రాబాదు రాజధానిగా విశాలాంధ్ర యేర్పడిన యెడల, రాజధాని హైద్రాబాదు పట్టణమున వుండుటకు రాయలసీమకు యెటువంటి అభ్యంతరము లేదు శ్రీబాగు ఒడంబడిక సమసరించి రాయలసీమలోని నీటివనరుల నిర్మాణమునకు, పారిశ్రామిక అభివృద్ధికి ప్రాధాన్యతను యివ్వవలయునని యీ సభవారు కోరుచున్నారు. రాజధాని విషయమున యేర్పడిన రభసను విచ్ఛేదపూర్వకముగా పరిష్కరించుటకు రాయలసీమకు చెందిన రక్షణలను అమలు జరుపవలయునని ఆంధ్ర ప్రభుత్వమును కోరుచూ, తాత్కాలిక ప్రయోజనములను ఆశించి సిద్ధాంతముల త్రోసివేస్తూ, రాజధాని విషయమై పరస్పర విరుద్ధమైన ప్రకటనలు చేయుచున్న ఆంధ్ర ప్రభుత్వానికి యీ సభవారు హెచ్చరిస్తున్నారు."

"రాయలసీమ రక్షణలను గురించి ఒక నిర్దిష్ట కార్యక్రమమును యేర్పాటు చేయుటకు, త్వరలో అఖిల ప్రజాప్రాముఖ్యతగల సభను ఏర్పాటు చేయుటకు తీర్మానించుచూ, అనభిజ్ఞ కావలసిన యేర్పాట్లను చేయుటకు ఒక సంఘమును యీ దిగువవారితో యేర్పాటు చేయుటకు యీ సంఘములో యింకా కావలసిన యితరులను చేర్చుకొనుటకు యీ సంఘమువారికి అధికారము యిస్తూ యీ సభవారు తీర్మానించుచున్నారు. సంఘంలో యీ దిగువవారున్నారు.

శ్రీయుతులు రాయపరెడ్డి వేణుగిరిరావుగారు, (పార్లమెంటు సభ్యుడు) జి వెంకటరెడ్డిగారు, పెండెకంటి వెంకటసుబ్బయ్యగారు, (కర్నూలుజిల్లా కాంగ్రెసు సంఘాధ్యక్షులు) నిన్నరి వెంకటసుబ్బయ్యగారు ("నుబసీమ" పత్రిక సంపాదకులు) కొడి వరసింహంగారు, జి. యస్. సుపగారు, తాళంకి వెంకటసుబ్బయ్యగారు, రాజా పెద్దసుబ్బరాయుడు శెట్టిగారు, దేశాయి కుప్పరావుగారు, అర్థికమంత్రి జాగర్లమూడి గారు, కొదాడబాద వరసింగరావుగారు, (పమావేశకర్త) మల్లు సుబ్బారెడ్డిగారు (శాసనసభా సభ్యులు) హెచ్. సీతుమాధవరావుగారు, (సంధ్యాల పురపాలకసంఘాధ్యక్షులు) పట్టణ కాంగ్రెసు కార్యదర్శి గడ్డం సుబ్రహ్మణ్యం సుప్రగారి వందివార్పుతో సభ ముగిసెను.

ఇచ్చాపురం తాలూకాలో చిన్న ప్రాజెక్టులు

ప్రభుత్వానికి తాలూకా కాంగ్రెసు విజ్ఞప్తి

కరటి, జనవరి 15: ఇచ్చాపురం తాలూకా కాంగ్రెసుసంఘ సమావేశం, క్రిందటివారం ఇక్కడ శ్రీరామకృష్ణ గ్రంథాలయంలో జనాబ్ సాబు ఉద్దీన్ గారి అధ్యక్షతన జరిగింది.

ఇచ్చాపురం తాలూకాలో పెలవంకనుండి గొల్లగండివరకు నున్న "గొణామరిగెడ్డ" ప్రాజెక్టు విషయం ఎన్నడో ప్రభుత్వదృష్టికి లేదనిపప్పటికీ, ఇంతవరకూ ప్రభుత్వం శ్రద్ధవహించకపోవడం చాలా శోచనీయం ఈ మైనరు ఇరిగేషన్ ప్రాజెక్టు నిర్మించినట్లయితే, వరదబాధ తప్పిపోవడమేగాక, పారవంతమైన 3 వేల ఎకరాల బంజరుభూమి సాగులోకి వస్తుంది కావున ఇకనైనా ప్రభుత్వం వెంటనే తగు దర్యాప్తు తీసుకోవలెనని యీ సమావేశంలో తీర్మానించారు.—

ఇచ్చాపురంవద్ద బాహుదా నది దగ్గరనున్న మైదానంలో ఎత్తుగా టాంకు నిర్మించి, పట్టణానికి పంపుల ద్వారా నీరు సరఫరా చేయాలని; ఇచ్చాపురంలో, ప్రత్యేకంగా జ్యుడిషియల్ మేజస్ట్రేటుకోర్టు యేర్పాటు చేయాలని, ఇచ్చాపురంతాలూకాలో రోడ్డులు మరమ్మతు చేయించాలని, 10 పం॥రములక్రితం వేసిన ఫ్యామిన్ రోడ్లు చాలా అధ్వాన్నస్థితిలో ఉన్నదిగాన వాటిని వెంటనే మరమ్మతు చేయించాలని ప్రభుత్వాన్ని కోరుతూ మరికొన్ని తీర్మానాలు చేశారు.

రాష్ట్రాల పునర్నిర్మాణ విషయ విచారణసంఘం యేర్పడిన యీ సమయంలో ఆంధ్రులు ఉదాసీనతతో ఉండరాదని హెచ్చరిస్తూ, ఒరిస్సా ప్రభుత్వం, అర్థికమంత్రి అధ్యక్షులుగా అసెంబ్లీ సభ్యులతో తమ వాదమును బలపరచుకొనుటకు విషయసేకరణ కొరకు కమిటీ నియమించింది, అలాగే ఆంధ్రప్రభుత్వంగూడా అర్థిక మంత్రి అధ్యక్షులుగా ఒక కమిటీ నియమించాలని ప్రభుత్వాన్ని కోరుతూ తీర్మానించారు.

గిండి గుఱ్ఱపు పందెములు

మదరాసు, జనవరి 18: విన్నటి రోజు గిండీయందు జరిగిన మదరాసు గుర్రపు పందెములలో మదరాసు రైడింగ్ క్లబ్ కప్పును హ్యాండిక్యాప్ అనే గుర్రం గెలిచింది కోల్డ్ రెండవదిగను కాపెల్ మూడవదిగను వచ్చాయి జాకీ భాభాఖాన్ 3 పందెములలో తన గుర్రాలను గెలిపించాడు. మొదటి డబుల్‌లో 11 టికెట్లకు చెరీ రూ 749 రెండవ డబుల్‌లో 50 టికెట్లకు చెరీ రూ 128 లభించాయి. ట్రిబుల్ ఈవెంటులో 27 టిక్కెట్లకు చెరీ రు 699 లభించాయి.

ఫలితాల వివరాలు

రాయచూరుప్లేట్ (1) విండ్సర్ సైట్ 9 4 అహ్మద్ ఖాన్ (2) చంద్రభాగ్ 8-12 హెండర్సన్ (3) పాపెట్ 8-8 కె డైరెల్ (4) కోల్డ్ బోల్డర్ 7 4 బట్ ఛాయి డివిడెండు గెలుపునకు రూ 20 ప్లేసులకు రూ 14, 12

కొడైకెనాల్ ప్లేట్ (1) బాబుల్ 8-8 హెండర్సన్ (2) కుట్కిన్ 9-4 ఆగస్టు (3) త్రిభువన్ 8-13 అహ్మద్ ఖాన్ (4) రాపిలి 7-13 కంకర్ డివిడెండ్లు గెలుపునకు రూ 106 ప్లేసులకు రూ 38, 18

ధనుష్కోటి ప్లేట్ 1 వ డివిజను (1) స్వీట్ లెవెండర్ 7-2 గాలి (2) రతిమన్మథ 7-5 అహ్మద్ ఖాన్ (3) లాకాల్డ్ 7-10 హెండర్సన్ (4) పెనిపాస్టు 9-4 కె డైరెల్ డివిడెండ్లు గెలుపునకు రూ 186 ప్లేసులకు రూ 34, 16, 18

పెరింగళ్ ప్లేట్ (1) కామెండా 8-1 కె డైరెల్ (2) ప్రిన్సు హిల్ 7-0 ఓపాల్ (3) స్టాయిలిస్ 7-18 జగదీశ్ (4) పెంట్ ఎండా 7 12 అరం డివిడెండ్లు గెలుపునకు రూ 94 ప్లేసులకు రూ 20, 18, 16

మదరాసు రైడింగ్ క్లబ్ (1) హ్యాండ్లింగ్ లవర్ 8-4 అహ్మద్ ఖాన్ (2) కోల్డ్ 8-11 ఎ థామ్సన్ (3) కాపెల్ 8-4 కంకర్ (4) మదరాసు డైమండ్ 8-4 హెండర్సన్ డివిడెండ్లు గెలుపునకు రూ 80 ప్లేసులకు రూ 12 రూ 12, రూ 18

అజంతా ప్లేట్ (1) హ్యాక్ స్పిడి 9-0 ఆగస్టు (2) డైమండ్ కింగ్ 8-9 అహ్మద్ ఖాన్ (3) డాక్టర్ పవన్ 9.4 యస్. కె బాబ్ (4) హైరేంజ్ గెలుపునకు రూ 24 ప్లేసులకు రూ 16 రూ 26 రూ 18

ధనుష్కోటి ప్లేట్ 3 వ డివిజన్ (1) అపరిటిక్ 8-2 కంకర్ (2) బార్డర్ ప్రిన్స్ 8-11 జగదీశ్ (3) ప్లెక్టర్ 8.8 బట్ ఛాయి (4) కవకవ్య 8-10 హెండర్సన్ డివిడెండ్లు గెలుపునకు రూ 50 ప్లేసులకు రూ 22 రూ 12.

మదరాసు ధరలు

కేరళ సోప్ ఇన్‌స్టిట్యూట్, బాలిగాడు

తుమ్మదాసు ఇండస్ట్రీసు & కాంట్రాక్టు డిపార్టుమెంటు విభాగము
SISTA'S—KS—38

దక్షిణ రైల్వే
పెండరు నోటీసు

1955 మార్చి 31-వ తేదీతో అంతిమము కాలమునకు దిగువ వివరించిన పోసులలో "కంకర పోసు చేసి, రవాణా చేయుటకు" "పీస్ వర్క్ కంట్రాక్టు" పీలు చేసిన కవర్లలో "పర్సెంటేజ్ షెడ్యూల్సు" పెండరు 1954 ఫిబ్రవరి 15-వ తేదీ పోయువారం మధ్యాహ్నం 12 గంటలకు మించకుండ తిరుపతి చేరు పట్లు రీజనల్ ఇంజనీరు, దక్షిణ రైల్వే పైమూరు వారు పీలు చేసిన పెండర్లు కోరుచున్నారు.

గుంతకల్లు, బళ్లారి, హుబ్లి, బెల్గాం, పెంగుళూరు మరియు పైమూరు పట్టణాలు.

II "ప్రతి" జిల్లాకు "వేరు వేరు పెండర్లు" కాళల చేయవలెను. మర్తియు ప్రతి పెండరు ప్రతి జిల్లాలో ఒకటి లేక అంతకంటే యెక్కువ పోసులకు కొటేషనులు యివ్వవచ్చును.

III. పెండర్లు నిర్ణీత ఫారములో సంపవలెను. "ఒక్కొక్క జిల్లాకు" ఫారము 1-కి రు. 2/- (రెండు రూపాయలు) వంతున, రీజనల్ అకౌంట్సు ఆఫీసరు, దక్షిణ రైల్వే, పైమూరు, మద్రాసు లేక తిరుచినాపల్లి వారికి ఫారముల ఖరీదు క్రింద చెల్లించి, పొందిన రసీదు మూపి పదరు ఫారములు రీజనల్ ఇంజనీరు, పైమూరు వారి ఆఫీసులో పొందవచ్చును కాపీలు అధికముగా కావలసినచో కాపీ 1-కి రు. 2/- ల రెండు రూపాయలు మాత్రము చెల్లించి పొందవచ్చును. ఈ కాపీలు అధికముగా ఉన్నయెడల పీస్లయి చేయబడును పెండరు ఫారము ఖరీదు యే పరిస్థితులలోను వాపసు చేయబడదు. పెండరు ఫారములు యితరులకు సూర్పుకూడదు.

IV. పెండరు ఫారములు 1954 ఫిబ్రవరి 12-వ తేదీ శుక్రవారమువరకే ఇవ్వబడును.

V. "పైమూరు" రీజియన్‌కు అచ్చు వేసి యుంచబడిన షెడ్యూలులో ఆ యా జిల్లా లేక సబ్-డివిజన్ లేక యేరియాకు తెలుపబడిన కొన్ని పనుల రేట్లకు ఎంత శాతము తగ్గించునదియు లేక హెచ్చించునదియు పెండరులో తెలుపుకొనవలెను అచ్చు వేసియుంచబడిన రేట్ల షెడ్యూలు కాపీకి రు. 5/- (అయిదు రూపాయలు) చెల్లించి పైమూరు రీజియన్‌లోని యే డివిజిన్ ఇంజనీరు వారి ఆఫీసునుండి గాని పొందవచ్చును. మరియు దక్షిణ రైల్వే పనుల స్పెసిఫికేషనుల కాపీ ఒకటికి రు 8/- (మూడు రూపాయలు మాత్రము) రోళ్ళముగా గాని, మనియార్డరు ద్వారా గాని చెల్లించి పొందవచ్చును. రీజనల్ అకౌంట్సు ఆఫీసరు, దక్షిణ రైల్వే, పైమూరు, మద్రాసు లేక తిరుచినాపల్లి వారికి పైన వివరించిన మొత్తములు చెల్లించి పదరు ఫారములు పైమూరు రీజనల్ ఇంజనీరుగారి ఆఫీసుపద్ద కూడా పొందవచ్చును.

VI. ఒక్కొక్క జిల్లాకు ఒక్కొక్క పెండరుకు వేరు వేరుగా రు. 1,000/- (వెయ్యి రూపాయలు) ఐ యా పాక్రింద రీజనల్ అకౌంట్సు ఆఫీసరు, దక్షిణ రైల్వే, పైమూరు, మద్రాసు లేక తిరుచినాపల్లి వారి పద్ద 1954 ఫిబ్రవరి 18-వ తేదీ శుక్రవారము మధ్యాహ్నము 3 గంటల లోగా చెల్లించి, పదరు రసీదును పెండరుకు జతపర్చి సంపవలెను.

VII. పెండరర్లు పెండరుతోటి, అదాయపు పన్ను, చెల్లించి పొందిన పర్మిట్లును కూడా జతపర్చి సంపవలెను.

VIII 1954 ఫిబ్రవరి 16 తేదీ మంగళవారము మధ్యాహ్నం 12 గంటలకు పెండర్లు పైమూరు రీజనల్ ఇంజనీరు గారి ఆఫీసునద్ద తెరువబడును.

IX ఏ కారణములు తెలపకయే ఒక పెండరును గాని అన్ని పెండర్లను గాని నిరాకరించు అధికారము రీజనల్ ఇంజనీరుగారు రిజర్వు చేసికొనియున్నారు.

పసుపు మార్కెటింగు కమిటీ స్థాపన
గవర్నరు శ్రీ త్రివేదీకి తెనాలి తాలూకా కాంగ్రెసు అభ్యర్థన

తెనాలి, జనవరి 16: ఈ తాలూకాలో ఎక్కువగా పసుపు పండించబడుతుందనీ, దేశంలో నే యితర స్థానాలకు, విదేశాలకు కూడ ఎగుమతి చేయబడుతున్నదనీ, డాలరు పంటలో ఒకటిగా నిర్ణయించబడిన దీని వ్యాపారంలో రైతుల్లోకర్ల, వ్యాపారసంస్థల దయాదాక్షిణ్యాలపై ఆధారపడవలసి వస్తున్నందున ఒక మార్కెటింగు కమిటీ యేర్పాటు చేస్తే ఎంతో ప్రయోజనకరంగా వుండగలదని సూచిస్తూ గవర్నరు శ్రీ త్రివేదీకి తెనాలి తాలూకా కాంగ్రెసు సంఘంవారొక వినతిపత్రం సమర్పించారు. శ్రీయుతులు వి. సత్యనారాయణరావు, ఆలపాటి వెంకట్రామయ్య, ఎ. రామిరెడ్డి, అలపాటి సూర్యనారాయణగార్లు తాలూకా కాంగ్రెసు తరపున దీన్ని సమర్పించారు. అందులో యింకా యిలా వివరించారు:

"తాలూకా కృష్ణా పశ్చిమడివిజనులోని డెల్టాప్రాంతంలో వున్నది. వ్యవసాయం ప్రధానవృత్తి, పసుపు, ధాన్యం, ముఖ్యపంటలు. ప్రభుత్వం వారు కాలువలు త్రవ్వించి యిరిగేషన్ సౌకర్యాలు కలుగజేసినప్పుడు నీటివరిధర కేవలం ఎకరానికి రు. 3/- మాత్రమే వుండగా నీటి సంగతి చూడలేదు. తుంగభద్రమీదుగ యేటా వేలాది ఎకరాలు ముంపుకు గురిచేస్తున్నది.

ఇంకా ఇట్టిప్రాంతాలు మరుగు కూడా రైతులకు కష్టం కలుగజేస్తున్నది. కనుక యీ మరుగునీటి పారుదల గురించి చక్కని పథకాలు సూచించాలి.

దగ్గిరాల పసుపు పంటకు ప్రసిద్ధి చెందినది. కృష్ణా మెయిను కాలువ తూర్పువగల గ్రామాలకు (పసుపు పండించేవి) దీనితో సంబంధం పోయింది. ప్రస్తుతమున్న యిరుకు పంటెల ఎక్కువ వత్తిడికి పనికిరాదు కనుక దీనిని విస్తృతం చేయాలి. లేదా కొత్తదంటెల నిర్మించాలి దీనితో తెనాలికు తోడుమార్గం పై దూరం 25 పైళ్లకు తగ్గగలదు.

శ్రీ కళా వెంకట్రావుగారు వెనుక రెవిన్యూమంత్రిగా వున్నప్పుడు రాజకీయ బాధితులకు భూములు మంజూరు చేస్తూ వుత్తర్వు లిచ్చారు. ముఖ్యంగా భూములు లేనివారికి ప్రయోజనం చేకూర్చడం దీని వుద్దేశమే అయినా కొద్దిమంది ధనవంతులకు కూడా యివి లభించాయి. భూములు లేనివారికి అర్హతగలవారికి వాటిని యిచ్చే విషయమై ప్రభుత్వం ఆలోచించాలి ఇంకా దాపాలు జరుగుతున్నాయి. ఈ సమస్యలు పరిష్కరించుటకు ప్రభుత్వం మార్గం వెదకాలి

లంకభూముల కౌలుదార్లు, సహకారసంఘాలకు కౌలుకు యిచ్చేవారు కౌలుదారీ హక్కుల వేలంకేయాలని ప్రభుత్వం నిర్ణయించింది. కాని తిరిగి వాటి అక్రమ ప్రయోగం మార్పు కుంది. సంఘాలు, భూములు కూడా కొద్దే సంఘాలు వృద్ధిచెంది భూములు లేనివారికి లాభిస్తే ఆ భూములను కౌలుదార్లకు శాశ్వతంగా యిచ్చే విషయం ప్రభుత్వం పరిశీలించాలి.

విద్యుచ్ఛక్తి పైపులు దుగ్గిరాల పరిసరాలలో పేడతున్నాయి. దుగ్గిరాలకు మంజూరుకూడా అయింది కాని అమలు జరగలేదు తొలుతనే, గృహోపకరణాలకుగాను యీ పైపులను కొంచెం విస్తృతపరచాలి. లేదా పేకరణలో ప్రభుత్వానికి రైతులు సహకారం యివ్వగలరు ప్రభుత్వ ఏజంట్లు సహకారంలో డబ్బుముట్టచెప్పాలి

గ్రామాల అభివృద్ధికి చక్కని పథకాలు అవసరం కనుక మార్కెట్లన్నీ వివరంగా పరిశీలించినట్లో వ్యవసాయదార్లకు ఎంతో ప్రయోజనకరం కాగలదు."

పంచవర్ష ప్రణాళికను జయప్రదం చేయండి
యువతీ యువకులకు దుర్గాబాయిగారి ఉద్బోధ

మద్రాసు, జనవరి 17: పంచవర్ష ప్రణాళికను అమలుచేసి దేశ యువతీ యువకులు దేశాన్ని సంపన్నంచేయాలని శ్రీమతి దుర్గాబాయి దేశముఖ్ గారు నిన్న సాయంత్రం మద్రాస సాంఘిక సాంస్కృతిక సంఘ యాజమాన్యాన త్యాగరాయనగరంలో జరిగిన సభలో మాట్లాడుతూ చెప్పారు. శ్రీ దోర్వల కోటిశాస్త్రి గారు సభాధ్యక్షతి వహించారు.

రాజకీయ కక్షలతో నిమిత్తం లేకుండా ఆంధ్రదేశంలోని అన్ని పక్షాలవారు, ముఖ్యంగా యువతీ యువకులు, సమాజసేవకు సంస్థలను, జాతిసేవకు సంస్థలన్నను పనిచేయడానికి చక్కని అవకాశం ఉన్నదని శ్రీమతి దుర్గాబాయిగారు చెప్పారు పనిచేయడానికి జీవితాన్ని గడుపుకొనవలానికి చక్కని అవకాశాలు ఉన్నాయి స్త్రీలు-పట్టభద్రులైన వారు తగినంతమంది ముందుకువస్తడం లేదనీ, ఇది శోచనీయమనీ అన్నారు ఆంధ్రదేశంలో సమాజసేవాసంస్థలలోను, జాతిసేవకు సంస్థలలోను ఆంధ్రులు హెచ్చుపాలు చేస్తే పశ్చిమ తీరాను పొందినట్లవుతుంది పంచవర్ష ప్రణాళికలు ఇంతవరకు సాధించిన విజయాలు ఘనమైనవన్నారు.

శ్రీ జంధ్యాల పోమయాజులు గారి అభినందనతో సభ ముగిసింది.



రాయదుర్గం ప్రభుత్వోద్యోగుల సంఘంవారు శ్రీవాధ జయంత్యుత్సవ సందర్భంగా కిటీపలకి సరస్వతీ పుత్రి పుట్టపర్తి నారాయణాచార్యులగారిని సన్మానించారు.



ఆంధ్రప్రదేశ కాంగ్రెసు అధ్యక్షులు తెనాలి గోపాలరెడ్డిగారు ఇటీవల విజయవాడ హిందీ ప్రచార విద్యాలయాన్ని దర్శించినప్పటి చిత్రం. పాటూరు సత్యనారాయణ, ఉన్నవ లక్ష్మీనారాయణ, గాడిచర్ల హరిసర్వోత్తమరావు, యస్. బ్రహ్మయ్య, ఉన్నవ రాజగోపాలకృష్ణయ్యగార్లను చిత్రంలో చూడవచ్చు.

కంటివైద్యంలో గణు తికెక్కి, విదేశీ డిగ్రీలు కూడ పొంది, మొన్న టియుద్ధంలో మూరంగూనులలోనూ, దరిమిలాను మద్రాసు కంటి ఆసుపత్రిలోనూ కంటిరోగులకు అపారమైన సేవచేసి, ఆంధ్రమద్రాసు వైద్యకళాశాలలలో అధ్యాపకత్వం కూడ నిర్వహించి ఇటీవల సేవ ఉద్యోగంనుంచి విరమించిన డా॥ ఆకునూరి భావనారాయణరావుగారు.



గానవిభూషణ పెమ్మరాజు రాజగోపాల భాగవతారుగారికి ద్వారం వెంకటకృష్ణయ్య బాయిదుగారిచే విజయనగరం మహిళలు కేయూర ప్రదానం గావించినప్పటి చిత్రం. సభాధ్యక్షులు వి. వి. సంతేపరావుగారినీ, (మునిసిపల్ చైర్మన్), ఉపన్యాసకులు శ్రీరంగం నారాయణబాబుగారినీ కూడా ఇందులో చూడవచ్చు.

దుగ్గిరాలలో ప్రసూతి శిశు రక్షణ కేంద్రం
గ్రామస్థులు సహకరిస్తే సాధ్యమని శ్రీ త్రివేదీ సూచన

తెనాలి, జనవరి 16: ప్రసూతి, శిశు సంరక్షణ కేంద్రాలు స్థాపించడంలో ప్రభుత్వాని కొక విద్యుక్తమైన విధానం కలదనీ, గ్రామస్థులు యీ విధానంతో సహకరిస్తే పరిశీలించబడగలదని గవర్నరు శ్రీ త్రివేది నిన్న స్థానిక పంచాయితీ వారి వ్యాగతి పత్రానికి సమాధానమిస్తూ అన్నారు.

శ్రీ త్రివేది తెనాలినుంచి యిక్కడకు నిన్న వచ్చారు. హైస్కూలబద్ద పంచాయితీ అధ్యక్షులు శ్రీ పి. లలిత ప్రసాదుగారు వ్యాగత మిచ్చారు ప్రత్యేక మందిరిలో సభ జరిగింది పంచాయితీ తరపున గవర్నరుగారికి ఒక వ్యాగతిపత్రం సమర్పింపబడింది శ్రీ త్రివేది సమాధానమిస్తూ యిలా అన్నారు:

"వ్యాగత పత్రంలో మీరు వివరించిన వలె తెనాలి ఎక్కువ వత్తిడికి లోనవుతోంది. అని ప్రమాదకరమని పి. డబ్ల్యు. డి అధికారులు ప్రకటించారు ఈ రెండు పునర్నిర్మాణాలు సేవ 2 లక్షల రూ.లు అవుతాయి. యిది ప్రభుత్వ పరిశీలనలో వున్నది.

ప్రసూతి, శిశుసంరక్షణ కేంద్రాల స్థాపనకు నిర్వహించడానికి ప్రభుత్వానికి నిర్దుష్ట విధానం వున్నది. మీరిది కావాలంటున్నారు గనుక యీ విధానంతో గ్రామస్థులు సహకరిస్తే పరిశీలించగలము.

మీరు కోరిన విద్యుచ్ఛక్తి, బాలికోన్నతి పాఠశాల విషయం ఆలోచించబడుతుంది"

తమ చుట్టూ చేరిన బాలబాలికల నుద్దేశించి గవర్నరుగారు, పిల్లలు ఆటలనందు యెక్కువ ఆసక్తిచూపి వారి ఆరోగ్యాన్ని వృద్ధిచేసుకుంటూ కఠిన శారీరక శ్రమం పెంపొందించుకోవాలని వుద్బోధించారు.

ఆంధ్రరాష్ట్ర పంచాయతీల మహాసభ
ఫిబ్రవరిలో నెల్లూరులో జరపడానికి ఏర్పాట్లు

అలమూరు, జనవరి 18: ఆంధ్ర స్టేటు పంచాయతీ యూనియన్ అధ్యక్షులు శ్రీ బరసింహారావర సత్యనారాయణగారిలా ప్రకటిస్తున్నారు:

"ప్రథమ ఆంధ్రస్టేటు పంచాయితీల మహాసభ ఫిబ్రవరి 6, 7 8 తేదీలలో నెల్లూరు పురమున శ్రీ కేబాలవారి పురమందిరములో జరుపబడునని పంచాయితీలకు విశదపరచడమయినది. 6 వ తేదీ శనివారము మధ్యాహ్నము 3 గంటలకు కార్యనిర్వాహక వర్గసభి జరుగును ఈ కార్యనిర్వాహక సభిలో యిదివరలో పంచాయితీలు పంపించిన తీర్మానములు పరిశీలించి మహాసభి వారియెదుట పెట్టుటకు నిర్ధారణ చేయబడును. ఈ కార్యనిర్వాహక సభికు ఆంధ్ర స్టేటుపంచాయితీ యూనియను పాలకమండలి సభ్యులు మాత్రమే హాజరు కావలసినదిగా ఆహ్వానములు పంపించబడినవి. పంచాయితీల ప్రతినిధులు యీ సభికు 6 వ తేదీన హాజరుకావక్కరలేదు.

7 వ తేదీ ఉదయము 9 గంటలకు మహాజనసభి శ్రీ శొంఠి రామమూర్తి పంతులుగారి అధ్యక్షతను జరుగును ఈ సభికు పంచాయితీ ప్రతినిధులందరును తప్పక పనూ వేళను కావలయును. పంచాయితీ మహాసభికు ప్రతినిధులుగా రాబోవువారు రూ 5/- ల ప్రతినిధి రుసుము చెలింపవలయును ఈ ప్రతినిధి రుసుముతో బాటు పంచాయితీతరపున వచ్చే ప్రతినిధి పేరుకూడ జనవరి 20 తేదీలోగా ఆంధ్రస్టేటు పంచాయితీయూనియను కార్యాలయము రాజమహేంద్రవరమునకు పంపించవలయును. ఆయా పంచాయితీలు మహాసభిలో ప్రవేశపెట్టుటకు తీర్మానములు కూడ జనవరి 20 తేదీలోగా పై రాజమహేంద్రవరము పంపించవలయును.

8 వ తేదీ ఆంధ్రపేటు యూనియను మహాజనసభి జరుగును. ఈ మహాజనసభికు ఆంధ్రపంచాయితీలు సభ్యులుగా చేరవచ్చునని ఆంధ్రప్రభుత్వమువారు వుత్తర్వును జారీచేసినారు. ఈ యూనియనుకు అనుబంధముగా చేరదలచు పంచాయితీలు రూ 5/- లు కాలీజా, చందా చెల్లించవలయును. ఈ చందా చెల్లించినవారు యూనియనుపాలకవర్గ యెన్నికలలోను, అధ్యక్షు ఉపాధ్యక్షు యెన్నికలలోను పాల్గొనవచ్చును. మరియు అనుబంధ పంచాయితీలకు యూనియను తరపున ప్రకటించెడు పంచాయితీల పత్రిక యివ్వబడును. కావ పంచాయితీలు, యీ అనుబంధరుసుము కూడ వెంటనే చెలింపవలయును

రాజమహేంద్రవరములో ఆంధ్రదేశ పంచాయితీల కార్యాలయము జనవరి 20 వ తేదీ నుంచి నెల్లూరు పట్టణమునకు మార్చబడును. మహాజన సభి యేర్పాటులు చేయునిమిత్తము, కార్యాలయము రాజమహేంద్రవరము నుంచి నెల్లూరు తాత్కాలికముగా మార్చడమయినది. 20 తేదీ తరువాతి పంచాయితీలు పంపించెడు తీర్మానములు ప్రతినిధి రుసుములు, ఉత్తర ప్రత్యుత్తరములు నెల్లూరు పట్టణమునకే వ్రాయవలయును. తాత్కాలికముగా ఆంధ్రస్టేటుయూనియను కార్యాలయము 20 తేదీనుంచి నెల్లూరుజిల్లా పంచాయితీ ఆఫీసుగారి కార్యాలయమున నిర్వహింపబడును. యింతవరకు అనుబంధరుసుము రూ 5/-లు ప్రతినిధి రుసుము రూ 5/-లు మొత్తము రూ 10/- లు చెల్లించని పంచాయితీలు వెంటనే పదరు మొత్తము కార్యాలయమునకు పంపించి ప్రథమ పంచాయితీల మహాసభి విజయవంతముగా జరుపబడుటకు ఆంధ్రదేశమున గ్రామపంచాయితీల అధ్యక్షులందరును తోడ్పడ ప్రార్థించుచున్నాను."

బందరులో సాహిత్య సభ
చిత్ర లేఖనంలో పోటీలు

బందరు, జనవరి 16: స్థానిక లలిత కళా పరిషత్తు వారి యాజమాన్యమున, మొన్న సాయంకాలము పురమందిరమున సాహిత్యసభ నుడివాడ కళాశాల తెలుగులెక్చరర్ ప్రధానాచార్యులు శ్రీ ఎల్లోజు మాధవాచార్యులగారి అధ్యక్షతన జరిగినది. భీమవరం కళాశాల తెలుగులెక్చరర్ ప్రధానాచార్యులు శ్రీ పండూరి వెంకటరామకృష్ణాచార్యులగారు "ఖండకావ్యం" అను విషయమై ఉపన్యసించి, కొన్ని పద్యములను చదివారు. హిందూకాలేజి హైస్కూలు ఆంధ్రోపన్యాసకులు అడ్డాల లక్ష్మణస్వామిగారు నవ్యకవిత్వముపై తాము రచించిన పద్యములను చదివి, వివరించారు. నవ్యసాహిత్యంలో జీవస్థితియుండదనియు ఈ నవ్యసాహిత్యము జయము గాంచుట నిల్లు యని అన్నారు.

అధ్యక్షులవారు "అధునిక నాటికలు" అను శీర్షికపై తాము వ్రాసి తెచ్చిన వ్యాసమును చదివిరి. ఈ కాలములో వాదోపవాదములు జరుగుచున్నవనియు, నవ్యసాహిత్యముపై ఏ మీ నిర్ణయములు చేయబడలేదనియు, నాటికల కాలపరిమాణము మాత్రే కవులు నేనిమా ప్రదర్శనాలకాలము ప్రాతిపదికగా తీసుకొని వ్రాస్తున్నట్లున్నారనీ కొందరకు స్వీజఅనుభవము లేనటుల కన్పడుచున్నదనియు, ప్రస్తుతము నాటక కళాపరిషత్తువారు లలిత కళాపరిషత్తువారు ఏకాంకిక నాటికలు ప్రోత్సహించుచున్నారనియు అన్నారు

లలితకళాపరిషత్తువారి చిత్రలేఖనలో జరిగిన పోటీలలో జయమొందిన కాగితం రంగారావుగారికి ప్రథమ బహుమతి, కర్ణాటకపు కృష్ణమూర్తిగారికి ద్వితీయబహుమతియు, జలధంగారికి ప్రవన్నలక్ష్మిగారికి తృతీయ బహుమతియు, ప్రత్యేక బహుమతిని మామూరి రామకృష్ణ రావుగారికి ఇచ్చారు. కార్యదర్శి ఎ. యస్. అవధానిగారు ఉపన్యాసకులకు, సభివారికి కృతజ్ఞతాభివందనము లర్పించారు.

షాడ్ లైబ్రరీలో తెలుగు కవిసమ్మేళనం

హైదరాబాదు, జనవరి 18. హైదరాబాదులోని లాల్ దర్వాజా వద్ద ఉన్న షాడ్ లైబ్రరీలో స్థానిక వారస్వతి పరిషత్తులాభ అధ్యర్యాన గతి వారం కవిసమ్మేళనం ఏర్పాటు చేయబడింది. సమ్మేళనానికి శ్రీ రఘు రామరాజుగారు అధ్యక్షతన వహించారు యస్ రఘువీరరావుగారు సభికులకు, కవులకు స్వాగతించెప్పారు అన్యతుల కోరికపై మొదట తెలంగాణా "అభ్యుదయ కవిచక్రవర్తి" శ్రీ దాశరథి ప్రసంగిస్తూ, నగరంలోని ఇతర ప్రాంతాలకన్న ఇక్కడే తెలంగాణా తెలుగుదనం ప్రత్యేకంగా కన్పిస్తున్నదన్నారు "కవిసమ్మేళనములు, సాహితీగోష్ఠులు, పారస్వతి సమావేశాలు-ఇవి మానవులను ఒకరి కొకరిని దగ్గరకు తీసుకొనివస్తాయి విద్య అనేదానికి మృత్యువు అనునది లేదు. లోకంలో అనేక భాషలున్నాయి ప్రతిభాషదానికి విలువ ఉన్నా లేక పోయినా గాంధీ మైటి కళకు కలిగిన విలువవలాలు. ప్రపంచమన్ని ఎక్కువ చదువు అయితే విధిగా చేస్తుంది"

"కవిత్రయం సాహితీ దయము. కవితయే ముఖ్యం వారు ఇప్పుడు బయలు దేరుతున్నారు ఇది అభివృద్ధికరమైన మార్గమనకోవచ్చు ఇలా అన్నవారు పూర్వం కూడా ఉన్నారు. అయినప్పటికీ కవితా ప్రవంతి నిరంతరం ప్రవహిస్తూనే ఉన్నది పెద్ద కవులెవరూ కానడం లేదు, ఉత్తమమైన కవిత్వం వ్రాయబడడం లేదు అను విమర్శలు వస్తూ ఉన్నవి ఈ కాలంలో కవిత్వమే ముఖ్యం కాదు, కవిసమ్మేళనాలు అక్కరలేదు అనడం ఆరోగ్యకరమైన విషయం కాదు. ఒకప్పుడు కవిత్వమే సకల విద్యలకు, శాస్త్రాలకు సర్వస్వంగా ఉండేది. వైద్యశాస్త్రం కూడా కవిత్వంలో వ్రాయబడింది. ఒక జాతి యొక్క ఔన్నత్యం, ఆ జాతి విశ్వసాహితికి అందజేసిన ఉత్తమ కవుల సంఖ్యను బట్టి పరిశీలింపబడుతుంది" అని శ్రీ దాశరథి అన్నారు.

కప్పగంతుల లక్ష్మణ శాస్త్రిగారు గద్యపద్య పూర్వకమైన ఉపన్యాసం చేస్తూ దండి మహాకవియొక్క "ఇదమంధం తమః కృత్స్నం జాయేతభువన త్రయం, యది శబ్దాహ్వయంజ్యోతిః ఆసంసారం దీప్యతే" అను శ్లోకమును ఉదహరించి ప్రతి ఒక్కరూ సదా విద్యార్థిగా విద్యాజ్ఞాన సమపార్జించుకొనుటకు ప్రయత్నించవలె నన్నారు. "మహాగ్రంథములు అరవి వెలసులు. హితమను కోరించునట్టి భారతీయ ప్రాచీన గ్రంథములను చదివి అలవాటు యువకులేర్పరచుకోవలె"నని అన్నారు

ఆ తరువాత శ్రీయుతులు రాజలింగం, వెల్లూరి మాణిక్యరావు, పి. జానయ్యరెడ్డి యస్. రఘువీరరావు, జాళరథి, కప్పగంతుల లక్ష్మణశాస్త్రి ప్రభృతులు కవి సమ్మేళనంలో పాల్గొన్నారు.

సమావేశానికి మునిసిపల్ కౌన్సిలర్ వి. వెంకటస్వామి, జాకీ మల్లయ్య, డి. రామలింగం. కమలాపతి, లక్ష్మీరాజా పరహరిరావు, హకీం రామరాజా హకీం శంకరయ్య ముఖ్యులగారలు హాజరయ్యారు.

ప్రొహిబిషన్ దాడి

బందరు డిప్యూటీ ప్రొహిబిషన్ ఆఫీసరు పి. వి. కృష్ణారావుగారు, సబ్ ఇన్‌స్పెక్టరు పై. వెంకటస్వామిగారి సిబ్బందితో చిలకలపూడిలో గ్రామంలో 12 వ తేదీ మధ్యాహ్నము దాడిచేసి కల్యాణమల హారాయణ పట్టణం వి, యిద్దర్ని అరెస్టుచేసినారు. (స్వ వి.)



భీమవరం కళాశాల
పూర్వ విద్యార్థి సంఘ వార్షికోత్సవం

భీమవరం, జనవరి 15. భీమవరం కళాశాల పూర్వ విద్యార్థి సంఘ చతుర్థ వార్షికోత్సవము యీ నెల 10 వ తేదీన కళాశాలవారణలో జరుపబడినది. ఉదయం ఆటల పోటీలు జరిగినవి. తరువాత గంటకు 10 0 లకు పూర్వ విద్యార్థి సంఘ సర్వసభ్య సమావేశములో కళాశాల పూర్వ విద్యార్థి సంఘ భవన నిర్మాణ నిధి తము కొంత నిధిని కేటాయించుటకు, ఆ నిధికి కళాశాల ప్రధానోపాధ్యాయులగు శ్రీ ఇ. లక్ష్మీనాథ రావుగారిని కోశాధికారిగా నిర్ణయిస్తూ ఒక తీర్మానమును, పూర్వ విద్యార్థి సంఘమును రిజిస్టరు చేయుటకు మరియొక తీర్మానమును ఆమోదించారు. కళాశాల మాజీ ప్రధానోపాధ్యాయులగు శ్రీ ఆచార్య పెద్దాడ రామస్వామి గారికి "షష్టిపూర్తి" సత్కారము జరుపతలొడ్డుటకు నిశ్చయించారు. కళాశాల గ్రంథాలయాభివృద్ధికి పదివేల రూపాయల నిధిని సేకరించిన, కళాశాల ఉపాధ్యాయ వర్గమును, విద్యార్థులను అభినందించారు. రాయలసీమ కళాశాలను ఆంధ్ర విశ్వ విద్యాలయమునకు అనుబంధము చేయుటకు తోడ్పడ వలసినదిగా ఆంధ్ర ప్రభుత్వమును అర్థిస్తూ యింకో తీర్మానమును చేశారు

అనంతరం నూతన కార్యవర్గ ఎన్నిక జరిగినది సాంకేతికము జరిగిన పూర్వ విద్యార్థి సంఘ చతుర్థ వార్షికోత్సవ సభిలో అతిథిగా ఆహ్వానింపబడిన సుప్రసిద్ధ జాతీయ కళాశాల ఆర్థిక శాస్త్రోపన్యాసకులగు శ్రీ నందిపాడు కృష్ణయ్యగారు ఉపన్యసించారు. కళాశాల ఉపాధ్యాయ వర్గము తరపున శ్రీ జి సుబ్బిరెడ్డిగారు ప్రస్తుత విద్యార్థుల తరపున విద్యార్థి సంఘ అధ్యక్షులగు శ్రీ కె. కృష్ణమోహన్ గారలు పూర్వ విద్యార్థులకు గౌరవ వాక్యములను పలకగా, పూర్వ విద్యార్థి సంఘంవారు అనురీతి గా కృతజ్ఞతా తెలిపారు పూర్వ విద్యార్థి సంఘ కార్యదర్శి శ్రీ వి. వెంకటేశ్వరరావు గారు వందనాలు సమర్పించారు విశేష ఆటల పోటీలు జరుపబడినవి

బందరు

స్థానిక గొడుగు పేటలోని మహిళా మండలివారు 8 వ తేదీనుండి ప్రతి దినము పాట కచ్చేరీలు జరుపబడినవి 14 వ తేదీ పొయంకాలము పురమందిరమున జిల్లాజడ్జి పతీమణి శ్రీమతి యస్. సి. రాజ్యలక్ష్మిగారి అధ్యక్షతన శ్రీమతి గుడిపాటి జానకి రమణగారు గాత్రకచ్చేరి జరిపారు శ్రీమతి మరంగంటి సీతమ్మగారు, ధనుర్మాసగాన సభిల దిగ్విజయమునకు సహాయపడిన వారందరికిని, గాయకులకు, ప్రక్క వాద్యము వాయించినవారికి కృతజ్ఞతా వందనము లర్పించారు గానసభిల శాలలలో 10 మందులు 16 సంగీతముల వయస్సుగల వారికి గాత్రములో పోటీలు పెట్టి గెలుపొందిన వారికి బహుమతుల నిచ్చుటకు సభ్యులు, పౌరులు విరాళా లిప్పించాలని కోరారు.

బందరు

స్థానిక కళాశాల పూర్వ విద్యార్థి సంఘ చతుర్థ వార్షికోత్సవము యీ నెల 10 వ తేదీన కళాశాలవారణలో జరుపబడినది. ఉదయం ఆటల పోటీలు జరిగినవి. తరువాత గంటకు 10 0 లకు పూర్వ విద్యార్థి సంఘ సర్వసభ్య సమావేశములో కళాశాల పూర్వ విద్యార్థి సంఘ భవన నిర్మాణ నిధి తము కొంత నిధిని కేటాయించుటకు, ఆ నిధికి కళాశాల ప్రధానోపాధ్యాయులగు శ్రీ ఇ. లక్ష్మీనాథ రావుగారిని కోశాధికారిగా నిర్ణయిస్తూ ఒక తీర్మానమును, పూర్వ విద్యార్థి సంఘమును రిజిస్టరు చేయుటకు మరియొక తీర్మానమును ఆమోదించారు. కళాశాల మాజీ ప్రధానోపాధ్యాయులగు శ్రీ ఆచార్య పెద్దాడ రామస్వామి గారికి "షష్టిపూర్తి" సత్కారము జరుపతలొడ్డుటకు నిశ్చయించారు. కళాశాల గ్రంథాలయాభివృద్ధికి పదివేల రూపాయల నిధిని సేకరించిన, కళాశాల ఉపాధ్యాయ వర్గమును, విద్యార్థులను అభినందించారు. రాయలసీమ కళాశాలను ఆంధ్ర విశ్వ విద్యాలయమునకు అనుబంధము చేయుటకు తోడ్పడ వలసినదిగా ఆంధ్ర ప్రభుత్వమును అర్థిస్తూ యింకో తీర్మానమును చేశారు

అనంతరం నూతన కార్యవర్గ ఎన్నిక జరిగినది సాంకేతికము జరిగిన పూర్వ విద్యార్థి సంఘ చతుర్థ వార్షికోత్సవ సభిలో అతిథిగా ఆహ్వానింపబడిన సుప్రసిద్ధ జాతీయ

పెట్టర్-ఫీల్డింగు ఇంజనుల ధరలు మిక్కిలి తగ్గింపు

PETTER-FIELDING

27 హా. ప.
650 ఆర్. పి. యం.
ఇ. హెచ్. ఇంజను

ప్యారీ & కంపెని లిమిటెడ్
మద్రాసు — కలకత్తా.
బొంబాయి — న్యూఢిల్లీ.

SOLE AGENTS FOR INDIA:
PARRY & CO. LIMITED
MADRAS P.O Box No. 12
CALCUTTA P.O. Box No. 208
BOMBAY P.O Box No 506
NEW DELHI P.O Box No 172

Edited, Printed & Published by S. Smabhu Prasad at the Andhra Patrika Press, No. 2, Thambu Chetty St., Madras